ఆంధ్ర సచిత్ర వారపత్రిక

27-4-79
75 పైసలు






ఎందుకంత నాకోసం శ్రమ తీసికొని యిప్పుడు ఫిల్టర్ కాఫీ తయారుచేశావు?
అదేంకాదు... ఇది రికొరీ ఇన్‌స్టెంట్
రికరి® ఇన్‌స్టెంట్
STORAGE JAR OFFER
A COFFEE CHICORY BLEND
A COFFEE CHICORY BLEND
ఇది ఫిల్టర్ కాఫీ వలెనే యెంతో రుచిగా ఉంటుంది కాబట్టి తేడాచెప్పడం చాలాకష్టం.
నెస్ కఫే ఉత్పత్తిదార్లనుండి-ప్రపంచమంతటా కాఫీ శ్రేష్టత తెలిసినవారు
SAA/FSL/R/1135

24335

మహిళల మధుర జీవనానికి మార్గదర్శి మహిళ



డా॥ కె.వి. కృష్ణకుమారి గారితో సాహిత్య విభావరి

గుండెజబ్బులు-వాటి నివారణలు, చర్మసౌందర్యానికి చిట్కాలు

మంచికథలు, మాదిరెడ్డి సులోచన: నెలవంక సీరియల్

సమస్యలు - సమాధానాలు, వంటలు, మాసఫలాలు ... ఇంకా...

జ్యోతిష జవాబులు

మహిళ ప్రతి సంచిక ఒక విజ్ఞాన సర్వస్వం!

DIMPLE

వెల రు. 2/- మహిళ · తిరుపతి - 517501


ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు]
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938 - 1972]
శుక్రవారం : 27-4-'79
సిద్ధార్థినామ సం. వైశాఖ శు. పాడ్యమి
సంపుటము 72 : సంచిక 33
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక


అమ్మా! నాబూటు ఎంత బాగా మెరుస్తుందో చూడు.
టింకూ లాంటి బాబు మీకూ వుంటే
రీగల్ కావలసిందేమరి! ఇండియాలో అత్యధిక
శక్తి గల డిటర్జెంట్ బట్టల సబ్బు.
Regal
DETERGENT CAKE
Rediffusion D/766e/TL/R

— లోకం పోకడ * డూమెన్ —





ముఖచిత్రం

13—4—79నాడు రాజ్యలక్ష్మి, ముఖ చిత్రంలో వెలువడిన పత్రిక చూడ ముచ్చటగా ఉంది. జీవిత మాధుర్యం సీరియల్ చలా చక్కగా సాగుతూంది.

ఆర్. నరసింహాచారి, వి. కృష్ణయ్య, కొత్త.

* * *

ఈ వారం ముఖ చిత్రం "రాజ్యలక్ష్మి", "హరిజన్" చిత్రంలో "భగత్ భూషణ్"గారు రాసిన "ముగ్ధ మనోహర ప్రతి దీప్తి", వర్ణించ నలవి కానిదిగా ఉంది.

"కురిసిన ప్రేమ" కథ బాగుంది. ఈసారి ఒక్క "కథ" వేశారు కారణాలు చెప్పాలి.

"డాక్టర్ పూర్ణిమతో" ఇంటర్వ్యూలో, ఇంగ్లాండ్ గురించి బాగా తెలిసికోగలిగాము.

పెన్మెత్స నారిబాబు, హైదరాబాద్.

* * *

6—4—79వ తేది సంచిక యొక్క అట్టమీది బొమ్మ, వసంతోత్సాహం మనోహరముగా, ఆకర్షణీయముగా ఉన్నది.

పి. వెంకటేశ్వరరావు, నెల్లూరు.

ఉగాది

"ఉగాది సంచిక" చూడముచ్చటగా ఉండి మమ్మల్ని మురిపించివేసింది. గేయాలు చాలా బాగున్నాయి. కోటిగాడు సీరియల్ చదువుతుంటే నిజంగా మా కళ్ల ఎదుటే జరుగుతుందా అన్నట్టుగా ఉంది.

దూడము నర్సింగరావు, నాగరాజు సిటు ఎల్లి.

* * *

ఉగాది సంచిక చూడముచ్చటగా ఉందనుటలో అతిశయోక్తి లేదు. అట్టమీద 'బొమ్మ'—గీసిన శ్రీ గోలి శంకరరావుగారికి మా అభినందనలు.

మంచి చిత్రకారుల బొమ్మలు నెలకొకసారైనా ప్రచురించవలసి కోరుతున్నాము.


ఆచంట శ్రీరామారావు, నాగమణి, ఏలూరు

బొమ్మల మహాభారతం

మీరు "ఆంధ్ర పత్రిక వార పత్రిక"లో ప్రచురింపబడే "కిరాతార్జునీయం" అను కథ చాలా బాగున్నది. మా యింటి వారందరు ఆ కథను శ్రద్ధతో చదువుచున్నారు. మీరు ఈ కథను ప్రచురించుచున్నందుకు కృతజ్ఞతలు.

జి. శ్రీరాములు, వనపర్తి.

పాపం! భుట్టో!



పాలకీయుల పట్ల భారత దేశం మీద అతని రాగవిరాగాలు ఏమైనా, పాకి-స్తాన్ అతని ప్రజల మనస్సులో తనను ఉన్నతీకరించడం కోసం కృషి చేసిన "పాకిస్తాన్ నిర్మాత"గా నిలిచిపోయాడు. ఒక నాటి అధినేతను అతని శత్రువైన మరో పాలకుడు 'ఉ రి తీ య డ ం' మొత్తం దేశాల చరిత్రలో కొత్త అధ్యాయమేమీ కాదు కాని "జుల్ఫికార్ భుట్టో (51)ని 'పంపిన' తీరు కొత్తది!

ఏండ్లనుంచి విపులమైన రాజకీయ చైతన్యం ప్రజాస్వామ్యకాంక్ష పొందిన "కోర్టు" తీర్పును "సమర్థిం"గా చేసి నిరాకరిస్తూ దేశంలో కోర్టుల బంధించి నాదించి, వేల వారిని 'మార్షల్' నుంచి అతన్ని చంపినప్పటి వరకు "విప్ల-వ్వం" అను ప్రతిజ్ఞను ప్రకటించి వాళ్ళన తెల్లవారుఝామునకి నాలుగు గంటలు కొట్టకముందే రావల్పిండి సెంట్రల్ జైలు లోపల కటకటాల మధ్య నుంచి ఉరి కొయ్యమీదికి నడిపించి అతన్ని హత్యచేశారు; ఉరితీసిన తర్వాతనే అతని మృతదేహాన్ని పాలకులకు తమ ప్రత్యర్థులకు 'శిక్ష' తీర్చుకునే ఒక కొత్త పద్ధతిని అమలుచేసి చూపించారు.

భుట్టో భౌతిక కాయానికి "అనాథ" ప్రేత "సంస్కారమే" జరిగినా, హంతకుడిగా అతనే "మెడ మీగడియ్య" చూపించారు; సైనిక నియామకంలోనే ఇలా మాటే లేక నిర్బంధం పీపుల్స్ పార్టీ నిర్మాత (ఇరువైయేళ్ళు) రావల్పిండి నుంచి, అక్కడికి దగ్గరలోని పంజాబ్ క్రికెట్ స్టేడియం మీదుగా సింధ్ రాష్ట్రంలో వున్న అతని స్వగ్రామం "లార్కానా"కి తరలించబడింది— ఆ తర్వాత గాని ప్రపంచ 'పాపం' పాడుకోవచ్చింది!

ఈ "పాకిస్తాన్ రాజకీయ ఖైదీ" భుట్టో ఉరిశిక్ష వార్తలు, పత్రికల వరకు వచ్చేసరికి— కొన్ని గంటలనుంచి పాకిస్తాన్ వారు "రేడియో" ద్వారా ప్రకటించారు. "భుట్టోని" ఉరితీసిన జియా ప్రభుత్వం— 9 గంటలకు పైగా ఆ వార్తను బయటపడనీయకుండా ఉంచగలిగింది. అయినంతమాత్రాన ఇలా 'పక్కా' ప్రతీకా ఈ దేశంలోనూ వెలిసిన ఆగ్రహ ప్రదర్శన ప్రకటనలను పెంపొందించగా కూడా అడిక్కువలేకపోయింది!

ప్రపంచ వ్యాప్తంగా మానవ్య ప్రజా నీకం ఆ వార్త విన్నవారు "అయ్యో! పాపం!" అన్నారు. "జియా! జియా!" అనికూడా మనసులో మొత్తుకున్నారు!!

రాజకీయ అధ్యయనశాస్త్ర విద్యార్థుల నుంచి ప్రత్యర్థులను ఉరిశిక్షగా ప్రపంచ నిర్బంధ మధ్యలోని ప్రయోజనాలు చెప్పే నవల పాకిస్తాన్ లో "మానవహక్కుల మహారాజు"గా కొలువబడ్డ "జుల్ఫికర్ అలీ భుట్టో"కు పాకిస్తాన్ లో గౌరవించి పూలు పెడదామంటే అనుమతి కోరిన విదేశీ రాయబారి కార్యాలయాలకు కూడా అవకాశం దొరకలేదు. 'భుట్టో'కు భౌతికంగా పాతిపెట్టిన జియా "జియా- పాకిస్తాన్"తో భుట్టోయిజం కూడా అంత రించిందా? లేదా? అద్భుత కాలమే ఆ దేశ ప్రజల "గతి" ఏలా వుంటుందో? అన్న ప్రశ్నతోనే ఐక్యరాజ్యం "పాకిస్తాన్" వైపు చూస్తున్నది. [★★★]

సీరియల్

యండమూరి వీరేంద్రనాథ్ గారి ప్రారంభించిన "తులసి" మాధుర్యం పిలిచింది నిజంగా ఎప్పుడో జరిగిన కథ మాదిరిగా ఉన్నట్లు. ఇప్పటికే చదువుతూ ముందు కథ ఎట్టుంటుందో అనుకుంటూ ఆతురతతో ఎదురుచూస్తున్నది.

ఎ. శ్రీనివాసమూర్తి, మహాత్ బాగ్.

* * *

నాటి "సూర్యాస్తమయం"తో మొదలైన ఈనాటి ప్రత్యేక సంచిక చాలా బాగుంది. "ప్రెసిడెంట్ గారి అల్లుడు" పెద్ద కథ చాలా బాగుంది. ముందు, ముందు ఏమవుతుందా అనే ఆతురత కలిగిస్తుంది. "నీలిత మాధుర్యం" "కోటీశ్వరుడు" సీరియల్ కథలు బాగా సాగుతున్నాయి.

ఇంగా సావిత్రి, ఇంగా ఫ్రాన్సిస్, వై. పాల్ రాజ్, నందిగామ.

కృతజ్ఞత

ఈ వారంలో మీరు ప్రచురించిన 'కవితాస్వప్నం' బాగుంది. ఈ పాటం గొప్పతనాన్ని అర్థమయేలా ఉన్నాయి.

పి. శ్రీరామారావు, విజయవాడ.

సినిమా

శ్రీనివాసగారి "సినిమా కబుర్లు" నుంచి జి. వి. జి. పేరి యొక్క ఈ ఫోటోలు రెండూ కుతూహలం కలిగిస్తున్నాయి.

గంటా ఉమాశంకరరెడ్డి, న్యాయపతి జమెస్ బాబు, (అనంతపురం).

ప్రెసిడెంట్‌గారి అబ్బాయి

పెద్దకథ

జొన్నలగడ్డ లలితాదేవి

"నాకే విలక్షణ్యతో పనిలేదు. నేనివూరికి ప్రజా సేవకోసం వచ్చినవాడిని" అని డాక్టర్ శ్రీకాంత్ చెప్పినా, పద్మావతి మాత్రం డాక్టర్ పూర్ణానందానికి వ్యతిరేకంగానే ప్రచారం చేయసాగింది. ఇంక వున్నది రెండు రోజులే కొద్ది ఆ రెండు రోజులూ అందుకే వినియోగించుకుంది.

"మన డాక్టరుగారి దగ్గిర నర్సుగా వచ్చిందట. ఆమె మీకు ప్రతిచోటా వ్యతిరేకంగానే ప్రచారం చేస్తోంది", అంటూ అంటించారెవరో. దాంతో పెనంమీద అట్టులాగే మాడిపోయాడు పూర్ణానందం.

"ఆ డాక్టరు ఇంతపని చేస్తాడా? ఈ వూళ్ళో వాళ్ళ డబ్బుతో బతుకుతూ, పైగా తియతియని కబుర్లు చెబుతూ, ఏం అక్కరేదన్న బోడి కబుర్లు చెప్పి చివరికి నాకు వ్యతిరేకంగా ప్రచారం చేయిస్తాడా?" అంటూ చిందులూ, శివాలు తొక్కాడు.

"ఆ నర్సెవతో ఇక్కడికి లక్కురండి" అని అరిచాడు.

అది విన్నాడు రామకృష్ణ.

ఇక్కడో ప్రపంచయుద్ధం రాక తప్పదని గ్రహించి విజయవాడ ప్రయాణం మానుకున్నాడు.

చివరికి ఆ నర్సుని పట్టుకున్నాడు పూర్ణానందం.

"పద్మావతీ! నువ్వా!" అన్నాడు విలువగా విస్తుపోతూ.

"అవును నేనే."

"నువ్వు నర్సు ట్రైనింగ్ ఎక్కడ అయ్యావు?"

"మద్రాసులో! జనరల్ ఆస్పత్రి సీనియర్ నర్సుని."

ఆ మాట విని తొట్రుపడ్డాడు పూర్ణానందం.

"అయితే ఆ నాడు జైలు నించి మద్రాసు పోయావన్నమాట."

(గత సంచిక తరువాయి)

"అవును. దేశం గొడ్డుపోలేదు. అంతా నీలాంటి దుర్మార్గులే వుండరు." నిర్మొహమాటంగా అన్నది.

"నేను దుర్మార్గుడినని వూరంతా తప్పెడు ప్రచారం చేస్తావా నువ్వు!"

"బాగుంది. దుర్మార్గుడిని దుర్మార్గుడనక మంచివాడని ప్రచారం చేస్తానా? నువ్వెంత గొప్పవాడివో నాకు తెలుసు. లోకానికి తెలియదు. అది తెలియజెప్పాలనే నేను యిక్కడికి వచ్చింది."

"అలాగా! మొదట్నించీ నువ్వు పెడకట్టివే! నిన్నెలా విరవాలో నాకు తెలుసు."

"నన్నెలా విరవాగో నీకు తెలిపినట్లే

జరిగినకథ: 4 పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్ పూర్ణానందం కొడుకు రామకృష్ణప్రసాద్ కంటే, ఇంట్లో పనిచేసే పద్మావతి కొడుకు శ్రీకాంత్ చదువులోను, అందంలోనూ ముందంజ వేస్తున్నాడని ఈర్ష్య చెందుతూ వుంటుంది అతని భార్య కామేశ్వరి. శ్రీకాంత్ తన కొడుకేనని గుట్టు బయలు చేస్తుందని నగ దొంగిలించిందనే నేరం మోపి పద్మావతిని జైలుకి పంపిస్తాడు పూర్ణానందం. లోగడ అతని వత్తిడి వల్ల తప్పించిందానికి ప్రాయశ్చిత్తంగా శ్రీకాంత్‌ని విజయవాడ స్కూల్లో జేర్పిస్తాడు పంతులు. అదే స్కూల్లో చదువుతున్న రామకృష్ణ, శ్రీకాంత్‌ని కలుసుకొంటాడు. డాక్టరుగా తిరిగి వచ్చిన శ్రీకాంత్‌వద్ద నర్సుగా జేరిన పద్మావతిద్వారా ఎన్నికల సమయంలో శ్రీకాంత్ జన్మవృత్తాంతం తెలుసుకున్న రామకృష్ణప్రసాద్ తన తండ్రిని నివగించుకుంటాడు.

నిన్నెలా దెబ్బతీయాలో నాకు తెలుసు."

"నీనిష్కారణ పిలిచి బాగానే వున్నట్లు కొచ్చింది. నీ కొడుకు ఆ నాడు ఇంట్లోంచి పోయాక ఎక్కడ వున్నాడో తెలియలేదు. నీ దగ్గరకి వచ్చాడా?"

"నా కొడుకు సంగతి నీకెందుకులే! ముందు నీ సంగతి నువ్వు చూసుకో."

"చూసుకోక వూరుకుంటానా? అసలు నిన్ను పిలిచింది నీ బాగు కోసమే! నువ్వీ గొడవలు మానేసి నోరు మూసుకుని పడి వుండు."

"ఒకప్పుడు నీ అహంకారానికి, నీదుర్మార్గత్వానికి నేను బలి అయ్యాను. అప్పటి పరిస్థితిలో తప్పనిసరి అయింది. ఇప్పుడు నీ కంటే గొప్ప గౌరవమైన జీవితాన్ని గడుపుతున్నాను నేను. నీ నోచేతి నీళ్ళు నేను త్రాగడంలేదు. ఎన్నికల సమయంలో ప్రతి వ్యక్తికి తమ పార్టీకోసం ప్రచారం చేసుకునే హక్కు వుంది. కాదనడానికి నువ్వెవరు?" తీవ్రంగా అడిగింది పద్మావతి.

"నువ్వెవరూ అనే దాకా వచ్చావన్నమాట!" పళ్ళు పటపటా కొరుకుతూ తాచుపాములా బుసకొట్టాడు పూర్ణానందం.

అతన్ని నిరసనగా చూసి అడుగు వేయబోయింది. "ఆగు అక్కడ. ఈ ఎలక్షలయ్యేదాకా ఈ గుమ్మం కదలడానికి వీల్లేదు" అంటూ చెయ్యి పుచ్చుకుని బలంగా లాగాడు.

విదిలించి కొట్టింది పద్మావతి. అది చూసి మరింత మండిపోతూ అక్కడే వున్న ఫ్లవర్ వాజ్ విసిరి ముఖానికి కొట్టాడు. అది సరిగ్గా నుదుట తగిలి రక్తం బొటబొటా కారింది.

ఆ రక్తం చూసి బాధగా అరిచింది పద్మ. అంతవరకూ చెక్కు చెదరకుండా పక్క గదిలోంచి అన్నీ వింటున్న రామకృష్ణ చటుక్కున ఈవతలకి వచ్చి రక్తం కారుతున్న పద్మని చూసి చటుక్కున పట్టుకుని అప్పటికప్పుడే శ్రీకాంత్ ఆస్పత్రికి తీసుకు వెళ్ళిపోయాడు. ఆమె నక్కడ చేర్చి జరిగింది క్లుప్తంగా చెప్పి విసురుగా ఇంటికి వచ్చేశాడు.

వస్తూనే బట్టలు సర్దుకుని ఎవరితోటీ ఏమీ మాట్లాడకుండానే గబగబా బస్‌స్టాండ్‌కి వెళ్ళిపోయాడు.

"మేనమామ యింటికి పోతున్నాడు కాబోలు" అనుకున్నారు యింట్లో అంతా.

"మీరు పోలీస్ కంప్లెయింట్ చెయ్యండి" అని సలహాయిచ్చింది సుమలత.

శ్రీకాంత్ ఒళ్ళు సలసలా మరిగిపోతోంది. "లాభంలేదు రేపు ఈ ఎలక్షన్ గొడవ అయ్యేలోగా తన తల్లిని సఫా చేయవచ్చు" అనుకున్న శ్రీకాంత్ అదే మంచిదని నిర్ణయించుకున్నాడు.

వెంటనే కంప్లెయింట్ ఇచ్చాడు. ఆరువేలు కట్టి జామీనుతో బయట పడ్డాడు పూర్ణానందం. అతని శరీరమంతా కుతకుత ఉడికిపోతోంది. చివరికి ఏకు మేకయి కూర్చుంది పద్మావతి అనుకుంటూ భగ్గున మండిపడ్డాడు. అతనిలో ప్రతీకార వాంఛ బుసలు కొడుతోంది. శ్రీకాంత్ అన్నా, పద్మావతి అన్నా, ఆఖరుకి సుమలత అన్నా కూడా అతనికి మంటగనే వుంది. ఆ మంటల మధ్య "ఈ శ్రీకాంత్‌గాడెవడూ! దాని కొడుకేనేమిటి?" అనుకున్నాడు. ఏమో దాని కొడుకు పేరు అదే నన్నట్టు గుర్తు. అయితే ఆ బికారి వెధవ అంత చదువెలా చదివాడు? అనుకుంటూ తర్కించుకున్నాడు.

ఏం చెయ్యాలో, ఎలా చెయ్యాలో పాలుపోక సతమతమయ్యాడు. చివరకి ఎన్నికల్లో అతను ఓడిపోయాడు. అతను ఎంత దాచినా పద్మావతి పై చెయ్యి చేసుకోవడం వూరందరికీ తెలిసిపోయింది. పద్మావతే నర్సు అని చాలా మంది గ్రహించాక అనాటి దొంగతనం అంతా గుర్తుకువచ్చి ఆ నాడు పద్మావతి జైలుపాలవడం కూడా ఇతని చలవే అయి వుంటుందని చెప్పుకోసాగారు. అసలే అంతంత మాత్రంగా వున్న పరిస్థితి మరీ వ్యతిరేకమయిపోయింది. దానికి తగినట్లు గెలిచిన భూపతిరావు పెద్ద ఆట్టహాసంగా వూరేగింపు జరిపాడు. పూర్ణానందం ఇంటి గుమ్మం ముందునించే! దాంతో ఇక భరించలేక ప్రళయకాల రుద్రుడిలా మండిపోతూ శ్రీకాంత్ ఇంటికి బయులుదేరాడు పూర్ణానందం.

అప్పుడే భోజనంచేసి చల్లగాలిలో కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్న తల్లీ కొడుకులు పూర్ణానందాన్ని చూసి ఆశ్చర్యపడినా ఏదో తగాదాకే వచ్చాడని అనుమానంగా చూసింది పద్మావతి.

"ఏరా! నీకెంత పొగరు? నా మీద కంప్లెయింట్ చేస్తావా?" అంటూ విరుచుకుపడ్డాడు తుఫానులాగా.

"నువ్వు చెయ్యి చేసుకోడం బాగుందా?" సూటిగా అడిగాడు శ్రీకాంత్.

"నామీద తప్పుడు ప్రచారం చేయదా అది!"

"తప్పుడు మనుషులను గురించి అంతకంటే ఘనంగా ఎవరూ చెప్పరు" అందుకుని జవాబిచ్చింది పద్మ తాపీగా.

"అసలు మద్రాసునించి వచ్చి నీ పనేదో నువ్వు చూసుకుని వెళ్ళక పనిపేళా ఇందులో ఎందుకు జోక్యం పెట్టుకోవడం?"

"ఎందుకా? నువ్వు పనిపేళా వచ్చి నా మీద దొంగతనం అంటగట్టి పోలేదూ?"

ఆ మాటకి గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్లయింది పూర్ణానందానికి.

"అందుకని కక్ష సాధిస్తావన్నమాట."

"అవును, కక్షలు కార్పణ్యాలు ఇదివరకు నాకు తెలియవు. నిన్ను చూసి నేర్చుకున్నాను."


"నీవల్ల నాకు అంతా ప్రమాదంగానే వుంది. చివరకు నువ్వు పక్కలో బల్లెంలా తయారయ్యావు. మర్యాదగా వూరు విడిచి ఎటో చప్పుడు కాకుండా వెడతావా సరి, లేకపోతే నువ్వూ, డాక్టరు కంచికి పోతారు" అంటూ చరచరా వెళ్ళిపోయాడు పూర్ణానందం.

"తాటాకు చప్పుళ్ళకి కుందేళ్ళు బెదరవు" అనుకున్నాడు శ్రీకాంత్ నిర్లక్ష్యంగా.

"ఎందుకు మీరంటే ఆయనకంత కోపం?" అని అడిగింది సుమ.

"ఎందుకా! భార్యని కనక" అంటూ తన చరిత్రంతా చెప్పింది పద్మావతి.

"ఛీ! ఇలాంటి కిరాతకులను ఎవరూ క్షమించ కూడదు." అంది సుమ జుగుప్సగా.



ప్రెసిడెంట్ గారి అబ్బాయి

"మా యిద్దరికీ పుట్టిన బిడ్డే వీడు" అంది శ్రీకాంత్‌ని చూపించి కళ్ళు వత్తుకుంటూ.

శ్రీకాంత్ మనశ్శాంతిని కోల్పోయి చాలా రోజులయింది. రామకృష్ణ వచ్చి తల్లి చేత కథంతా చెప్పించినప్పుడు పూర్ణానందం తన తండ్రి అన్న భయంకర సత్యం బయట పడినప్పుడు అతని తలపై పది పిడుగులు పడినట్లయింది. ఆ నిజాన్ని అతను నిబ్బరించుకోవడానికి చాలా సేపు రా వ పడ్డాడు. ఆ మర్నాటి నించీ పూర్ణానందం మనుషులు శ్రీకాంత్‌కి ఆ వూళ్ళో జరుగుబాటు కాకుండా వుండటానికి శాయశక్తులా ప్రయత్నించసాగారు. అవన్నీ ఓర్చుకుంటున్నాడు శ్రీకాంత్. తండ్రి ఓడిపోయాడని పేపర్లో చదివి "సగం రోగం కుదిరిపోయింది" అనుకున్నాడు రామకృష్ణ.

"మరీ అంత దారుణమా! ఆమెని అనుభవించి, బిడ్డని కని, చివరకి ఆమెను జైలుపాలు చేయడం తన తండ్రికే తగింది" అనుకున్నాడు మంటగా.

9

ఉదయం కాఫీ తాగి పేపరు చూస్తున్నాడు పూర్ణానందం.

పేపర్‌తో పెట్టిన వార్త అతన్ని నిలువునా కూల్చివేసింది.

హైదరాబాద్ సమీపంలో నక్సలైట్లపై జరిపిన పోలీసు కాల్పులలో రామకృష్ణ ప్రసాద్ అనే షుమారు పాతికేళ్ళ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని ఆస్పత్రిలో చేర్చి పోలీసు కాపలా ఏర్పాటు చేశారు. ఆ తర్వాతి వార్తలో రామకృష్ణప్రసాద్ తండ్రి పూర్ణానందం పేరు, అతని వూరు అన్నీ వున్నాయి అవి చదివేసరికి కళ్ళు తిరిగి పడిపోయాడు పూర్ణానందం.

"బాబుగారు పడిపోయారు" అంటూ అరచిన జోగులు అరుపులకి అదరా బదరా అంతా పరిగెత్తుకుంటూ వచ్చారు. వెంటనే అతన్ని శ్రీకాంత్ ఆస్పత్రిలో అడ్మిట్ చేశారు అతనికి స్పృహ రావడానికి ఇంజక్షను ఇచ్చి పక్కనే కూర్చున్నాడు శ్రీకాంత్

పద్మావతి, సుమలత అంతా ఒకసారి వచ్చి చూసి వెళ్ళారు.

పేపరులో వార్త చదివి నిలువునా విశ్లేషుడయ్యాడు శ్రీకాంత్ "అన్నయ్యా నువ్విలా ఎందుకు మారిపోయావు." అనుకున్నాడు ఆవేదనగా.

పూర్ణానందానికి స్పృహ రాగానే అతని కివ్వవలసిన మందులని గురించి పద్మావతికి చెప్పి సుమలతని చూస్తూ వుండమని చెప్పి అప్పుడే తనకి గవర్నమెంటు ఇచ్చిన జీపులో తిన్నగా హైదరాబాద్ బయలుదేరాడు శ్రీకాంత్

అతను చేరేసరికి అప్పుడే లేచాడు రామకృష్ణ బాండేజీలతో వున్న అతన్ని చూసేసరికి కళ్ళంబడి నీళ్ళు తిరిగాయి శ్రీకాంత్‌కి. "అన్నయ్యా: నువ్వు ఎందుకిలా మారిపోయావు? ఎందుకీ వుద్యమాలో తల దూర్చావు?" అని అడిగాడు శ్రీకాంత్ అతని ప్రక్కనే కూర్చుంటూ.

"అన్నయ్యా:" అంటూ శ్రీకాంత్ దగ్గరకు వచ్చేసరికే పులకించి పోయాడు రామకృష్ణ. "ఇన్నాళ్ళకి నీ నోటివెంట ఇంత మంచి పిలుపు విన్నానురా కాంత్." అన్నాడు రామకృష్ణ.

శ్రీకాంత్ అక్కడి డాక్టర్ని కలుసుకుని రామకృష్ణ కండిషన్ అంతా అడిగి తెలుసుకున్నాడు.

బందరులో పూర్ణానందంపై పెట్టిన కేసు విచారణ ఆ మర్నాడు వుంది కనుక మళ్ళీ బయలుదేరాడు శ్రీకాంత్.

ఈ సారి బోనులో చాలా ధైర్యంగా నిలబడి చెప్పసాగింది పద్మావతి. "ఇది షుమారు పాతికేళ్ళ నాటి సంగతి. పొట్టచేత బట్టుకొని నేను పూర్ణానందంగారింట్లో చిన్న చిన్న పనులకి కుదిరాను. అతనికి నా అందం యవ్వనం మీద మోజుపుట్టి నన్ను వంచించి అనుభవించాడు. మా యిద్దరికీ పుట్టిన బిడ్డే శ్రీకాంత్.

అతను ఆరేడేళ్ళవాడిగా వుండగా నామీద దొంగతనం మోపి జైలు పాలు చేశాడు పూర్ణానందం. అది ఈ కోర్టులోనే విచారణ చేశారు. నిజానికి నేను ఆ దొంగతనం చేయలేదు. ఆ క్రితం రోజు రాత్రి నా యింటికి వచ్చిన పూర్ణానందం నాకు తెలియకుండా అక్కడ పెట్టి వెళ్ళాడని నేను కూడా పోలీసులు వచ్చినప్పుడే గ్రహించాను. అయినా అప్పుడు నిజం చెప్పినా నన్నెవరూ నమ్మరని గ్రహించి మౌనంగా శిక్ష అనుభవించాను. 'నా బిడ్డ

వెళ్ళిపోయాడు నేను తిరిగి వచ్చేసరికి. నేను మద్రాసు వెళ్ళి నర్సు ట్రైనింగ్ అయ్యాక మహిళా సభ నిర్వహించే ట్రైనింగ్ స్కూల్లో. అక్కడ జనరల్ ఆస్పత్రిలో సీనియర్ నర్సుగా పని చేస్తూ ఒక్కసారి ఈ వూరు గాడానని వచ్చాను. విలక్షణ్ణు జరుగుతుంటే ఇతని ప్రత్యర్థిని బలపరచానని నన్ను ఇంటికి రప్పించి కొట్టాడు,'' అంటూ వివరించింది పద్మావతి. మిగిలిన సాక్షులని కూడా విచారించి, ఇన్ని సంవత్సరాలనించీ ఒకవూరి ప్రెసిడెంట్‌గా వుంటూ ఆవూరి బాగోగులు చూడవలసిన పెద్ద అలా ప్రవర్తించడం చాలా శోచనీయం అంటూ రెండేళ్ళు కఠిన శిక్ష విధించి హైకోర్టుకు అప్పీలు చేసుకోవడానికి అనుమతించాడు జడ్జి.

ఇది మరో పెద్ద శరాఘాతం అయింది పూర్ణానందానికి. పదవీ పోయింది పరువూ పోయిందీ చివరికి తన వేలితో తన కన్నే పొడుచుకున్నట్టు కొడుకు రామకృష్ణ విషయం అంతా తెలుసుకున్నాక మరింత తలెత్తుకు తిరగలేక పోతున్నాడు.

కొడుకాస్థితి కలిపిస్తే కూతురు పార్వతి ఎదురింటి కుర్రాడితో చేసిన స్నేహం మితిమీరి గర్భవతి అయ్యేసరికి నెత్తీ నోరూ బాదుకుంది కామేశ్వరి. దాంతో మరింత బేజారెత్తిపోయాడు. ఒకప్పుడు వచ్చిన సంబంధాల తిరక్కొట్టారు అహంకారంతో. ఇప్పుడు అన్నీ పోయేసరికి బతుకు వీధిపాలై ఎవరూ ముందుకు రాకపోయేసరికి ఆ ఎదురింటి కుర్రాడికే ఇష్టం లేకపోయినా పార్వతిని ఇచ్చి చేయక తప్పనిసరి పరిస్థితిలో పడిపోయాడు పూర్ణానందం.

అబార్షన్ చేయించేసి ఆ అబ్బాయికే ఇచ్చి పెళ్ళి చేయడానికి లగ్నం నిర్ణయించినా అతని మనసంతా వికలమయిపోయింది.

''తను పద్మావతిపట్ల ప్రవర్తించిన వైఖరికే తనకీ శిక్ష విధిస్తున్నాడా భగవంతుడు?'' అని కుమిలిపోయాడు.

కోర్టు కేసు నిమిత్తం శ్రీకాంత్, పద్మావతి, సుమలత, పూర్ణానందం, కామేశ్వరి, పార్వతి అంతా హైదరాబాద్ చేరుకున్నారు.

నక్సలైట్‌గా పట్టుబడిన రామకృష్ణ ప్రసాద్ కేసు ఉత్కంఠ కలిగించగా జనం కిటకిటలాడిపోయారు. ఆరోజే అతన్ని బోనులో వుంచారు. కోర్టు లాంఛనాలన్నీ పూర్తి అయ్యాక ఒక్కొక్కరినే క్రాస్ ఎగ్జామిన్ చేస్తున్నారు.

తనకోసం, తన కొడుకు కోసం మంచి లాయర్ని కుదుర్చుకున్నాడు పూర్ణానందం. పూర్ణానందం బోనులో నిలబడ్డాడు.

''రామకృష్ణప్రసాద్ మీ అబ్బాయి గదూ?''

''అవును.''

''అతను ఎందుకావక్స లైట్ ఉద్యమంలో చేరాడో చెప్పగలరా?''

''చెప్పలేను. చిన్నప్పటినించీ వాడు అర్భకుడే: చదువుకునే రోజుల్లో కూడా వాడు ఎవరి జోలికీ వెళ్ళి ఎరగడు. అలాంటి వాడు ఇలా మారిపోయాడంటే నేను నమ్మలేకుండా వున్నాను.''

''అతను చెప్పిన మాట వింటూ విధేయతగా వుండే వాడేనా?''

''ఆ, కాని ఇటీవలగా కొంచెం పెడసరం నేర్చుకున్నాడు. మాటంటే బాతరు చేయనట్టు వుంటున్నాడు. అయినా వాడు ఇంత ధైర్యస్థుడంటే మాత్రం నమ్మశక్యం కావడం లేదు. చివరికి ఈ కాలం కుర్రాళ్ళంతా ఇలా పైకి కనిపించని విధంగానే అల్లరి వేషాలు వేస్తూ చెడిపోతున్నారని నా అభిప్రాయం ఏది ఏమైనా మా అబ్బాయి మాత్రం ఎవరూ పురిగొల్పందే ఇలా అయిపోడు. అలా ఉసిగొల్పిన వారిని మీరు శిక్షించి మా అబ్బాయిని కాపాడవలసింది'' అంటూ దణ్ణం పెట్టాడు పూర్ణానందం.

చివరన బోనులో నిలబడిన రామకృష్ణప్రసాద్ నిశ్చలంగా ఒక్కసారి కోర్టు హాలును పరికించాడు. ''నువ్వు చెప్పదలచింది చెప్పవచ్చు.'' అన్నాడు లాయరు.

కొందరి కళ్ళల్లో ఉత్కంఠ. కొందరి కళ్ళల్లో ఏహ్యత మరికొందరి చూపుల్లో ఆశ్చర్యం అన్నీ గమనిస్తూ మొదలు పెట్టాడు రామకృష్ణ.

''ఇప్పుడు మా నాన్నగారు చివరన ఒక మాట అన్నారు. ఈ కాలం కుర్రాళ్ళంతా చెడిపోతున్నారని. అలా చెడిపోవడానికి కారణం ఎవరో మాత్రం చెప్పరేదు. పిల్లలు చెప్పిన మాట వినరని తండ్రులు గోల పెడుతున్నారే! అసలే వ్యక్తిని ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడల్లో నడవాలో చెప్పగలరా!

ఒక తండ్రి తప్పతాగి ఇల్లు గుల్లచేసి పెళ్ళాం పిల్లల్ని వీధిపాలుచేస్తే కన్నతండ్రి అడుగుజాడల్లో అతని బిడ్డ అలాగే ప్రవర్తిస్తే హర్షిస్తారా!

నా తండ్రి పద్మావతిని దారుణంగా మోసంచేసి ఆమెని, ఆమెబిడ్డని నానా కష్టాలపాలు చేశా నా కన్నతండ్రికనుక అతను చెప్పినట్లే చేసి నేను మరో యువతి జీవితంలో నిప్పులు పోయనా! మా నాన్న చేశాడు. నేను చేస్తాను. అనిఅంటే వూరుకుంటారా?

ప్రజాసేవ కోసం పల్లె వచ్చిన డాక్టర్ని తన పక్షం వహించలేదని కక్షలు కార్పణ్యాలతో అతనికి ఉప్పుకల్లు పుట్టకుండా చేయాలనుకునే పూర్ణానందం లాంటి పెద్దలా ఆదర్శ పురుషులు?—

విద్యాలయాల్లో చిన్నతనంలో క్రమశిక్షణ నేర్పవలసిన స్కూళ్ళలో పిల్లల్ని పాఠం అప్పగించలేదనో, సరిగ్గా రాయలేదనో పచ్చి బూతులు ఓ మేష్టారు తిడితే అవే నేర్చుకుని ఇంటి దగ్గర ఆ పిల్లలని వాళ్ళే నేర్పిన పెద్దవారిది కాదా తప్పు?

ఆడపిల్లలకు మార్గదర్శకంగా వుండవలసిన టీచర్లు అతి నీచంగా పాఠాలు కూడా



సరిగ్గా చెప్పకుండా చీర అంచు సరిగ్గా వుందో లేదో, మేకప్ సరిగ్గా వుందో లేదో అంటూ తాపత్రయపడుతుంటే ఆపిల్లలకి పాఠం మీద వుంటుందా? మోజుఫ్యాషన్ మీద వుంటుందా? ఇవన్నీ పిల్లలని తప్పు దోవపట్టించేవికాక క్రమశిక్షణ కలిగించేవిగా వుంటున్నాయా? "నాడు పేదవాడు, అలా దిగిరి కూడదనాలి. మనం గొప్ప వాళ్ళం మనం వాళ్ళకి దూరంగా వుండాలి అంట్రా" తన పిల్లాడికంటే మరోడు ఒక్క అక్షరం కూడా అధికంగా నేర్చు కోవడం సహించక స్వార్థపరత్వంమూస తోసుకున్న నీ లాంటి అమ్మలాంటి తల్లులా మాకు ఆదర్శమాతలు?

నిక్కంగ చూసినా స్వార్థం, ద్వేషం మూసపోసుకుని మీ సిగ్గులంతా తయారైతే ఎవరు చెప్పింది నిని పిల్లలు సద్వర్తనులవుతారో మీరే చెప్పండి?

లలితని ఎంత విసురుగా తోసి వచ్చి

ప్రెసిడెంట్‌గారి అబ్బాయి

అంత విసురుగానూ వచ్చి ముఖానికి కొట్టు కుంటుంది నేటి వ్యవస్థ ఇలాగే వుంది.

అందరూ అన్నట్టు నేను నక్సలైటును కాను. అసలా గొడవ ఉద్యమం నాకు పూర్తిగా అపరిచితం. కాని నాతో చదువు కున్న అబ్బాయి నక్సలైట్ అయితే అతన్ని చూడాలని వచ్చి నేను పోలీసు కాల్పుల్లో చిక్కుకుపోయాను. అదే నేను చేసిననేరం. అయితే మీరిది నమ్మకపోవచ్చు. అంచేత మీరు విధించదలచిన శిక్ష అనుభవించడానికి నేను సిద్ధం" అంటూంటే అతను అడి గిన ప్రశ్నలకేమీ జవాబివ్వ లేక తలలువంచు కున్నారు అంతా! జడ్జీ ఏదో అనబోయేలోగా దభేలున పడిపోయాడు రామకృష్ణప్రసాద్.

ఇంకా స్పృహ చిక్కని అతనింత ఉద్రేకంగా మాట్లాడటంవల్లే ఇలా పడి పోయాడని అంతా అనుకుని బోను దగ్గరకి వచ్చేలోగానే రామకృష్ణ ప్రాణవాయువు లనంత వాయువుల్లో కలిసి పోయాయి. దూరంగా ఏదో సభ ప్రారంభిస్తున్నారన డానికి నిదర్శనంగా "వందేమాతరం" పాట వినిపిస్తోంది.

రెండు నిముషాల్లో అతని మరణవార్త కార్చిచ్చులా వ్యాపించింది. గుండెలు బాదు కుంటూ ఏడ్చారు: కామేశ్వరి, పూర్ణా నందాలు. "అన్నయ్యా" అంటూ శ్రీకాంత్ బావురమన్నాడు. పద్మావతి పమిట అడ్డం పెట్టుకుని ఏడ్చింది. సుమలత కళ్ళు చెమ్మ గిల్లాయి.

అతను నక్సలైట్ కాదని నిరూపిత మయ్యాక జడ్జీ కళ్ళుకూడా తడిశాయి. విషాదకరమైన స్థితిలో ఆ పూట కోర్టు మూసివేశారు.

ఏడుస్తూ రామకృష్ణ భౌతికకాయాన్ని గ్రామం తీసుకువచ్చారు పూర్ణానందం, కామేశ్వరి, అంతాను.

అతనంత హఠాత్తుగా ఎందుకు పోయాడా? అనుకుంది పద్మావతి. కాని ఎవరికీ తెలియని చిదంబర రహస్యం ఒకటి రామకృష్ణతోనే అంతమయిపోయింది.

అతను సుమలతిని గాఢంగా ప్రేమిం చాడని, ఆమె శ్రీకాంత్‌ని ప్రేమించిందన్న విషయం గ్రహించి తన ప్రేమని, తనలోనే దాచుకున్నాడని, ఒకవేళ ఆ విషయం తండ్రికి తెలిస్తే తన ప్రేమ ఫలించడం కోసం శ్రీకాంత్‌ని హత్య చేయింపగలడని — ఒకవేళ అలా జరిగి తను సుమని పెళ్ళాడినా — ఆనాడు జోగులు దగ్గర పూర్ణానందం వర్ణించిన అసభ్యకర వర్ణన తన చెవుల్లో ప్రతిధ్వనిస్తూ దాంపత్యంలో అపశ్రుతిలా వినిపిస్తూనే వుంటుందని, అవన్నీ తట్టు కునే స్థైర్యం లేక నక్సలైట్ ఫ్రెండ్‌ని చూడటానికి వెళ్ళి కావాలనే కాల్పులకి గురి అయ్యాడని ... భగవంతుడికి తప్ప మరెవరికీ తెలియదు. తెలిసిన ఆ దేవుడు శిలా విగ్రహంగనుక కలియుగం మునిగి పోయినా అది బయట పెట్టడు. అంచేత ఎవరికీ తెలిసే అవకాశంలేదు.

కొందరి కథలు, జీవితాలు అంతే; అలా అసంపూర్తిగానే ముగిసిపోతాయి. అందుకు రామకృష్ణప్రసాదే ప్రబలనిదర్శనం.

శ్రీకాంత్ సుమలతను పెళ్ళాడి విజయ వాడలో "రామకృష్ణ క్లినిక్" తెరిచి గుమ్మం ఎదురుగా రామకృష్ణ ఎన్‌లార్జ్ ఫొటో నిలిపాడు. చిరునవ్వుతో అందర్నీ పలకరిస్తూ వుంటాడా ఫొటోలోంచి రామకృష్ణ.

(అయిపోయింది)

వారఫలం

27-4-1979 శుక్రవారం మొదలు
3-5-1979 గురువారం వరకు

మేషం:— ప్రయాణాలు ఫలిస్తాయి. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. అధికారులవలన జరుగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

వృషభం:— ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. శుభ కార్యం విషయంలో అనుకూలత లభిస్తుంది.

మిథునం:— మీ తాలూకు వస్తువులు పోవచ్చును. వ్యతిరేకమైన వార్తలను వింటారు. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి, భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కర్కాటకం:— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో ప్రయాణం కలుగుతుంది. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వారం ఆఖరులో మీ కార్యక్రమాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

సింహం:— అధికారులవలన జరుగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు. వృత్తిలో ఆదాయం బాగుంటుంది. రావలసిన డబ్బు అందగలదు. వారం ఆఖరులో ఫలితం లేని శ్రమ కలుగుతుంది. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. బంధుమిత్రులను కలుసుకొంటారు.

కన్య:— నూతన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. మీ కంటే పెద్దవారు కూడా మీ సహకారాన్ని కోరవలసివస్తుంది. స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. దైవ కార్యాలు నెరవేరతాయి.

తుల:— సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. విలాస వస్తువులు కొంటారు.

వృశ్చికం:— ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. పోటీవారితో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వృత్తిలో ఎవరిని విశేషంగా నమ్మడం తగదు. శ్రమ కలుగుతుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. ప్రయాణాలోచనలు చేస్తారు.


ధనుస్సు:— రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. పోటీవారిలో గౌరవం బాగుంటుంది. వారం ఆఖరిలో చేతివస్తువు అవకాశాలు కూడా జారిపోవచ్చును. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. పోటీవారితో వాద ప్రతివాదాలు తగవు.

మకరం:— వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. వృత్తిలో శ్రమ మీద అనుకూలత లభిస్తుంది. ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

కుంభం:— మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగించగలదు. పోటీవారిలో గౌరవం బాగుంటుంది. వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ఇతరుల నిమిత్తం శ్రమ పొందవలసి వస్తుంది. స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. దైవ కార్యాలు నెరవేరతాయి.

మీనం:— వృత్తిలో పోటీవారి పోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొహమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. మున్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. శుభ కార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

—మహేష్



కోటి సుగోళం దివిదాయేడ్

✦

శ్రీమతి టి. వరలక్ష్మి

"ఏమిటలా పరధ్యానంగా ఉన్నారు ?" భర్త చేతికి పాల గ్లాసు అందిస్తూ అడిగింది సుజాత.

"ఆఁ!...ఏం లేదు. మామూలుగానే ఉన్నానే," సర్దుకోయాడు కళ్యాణ్.

"అలా కప్పి పుచ్చకండి, దేనికోసమో ఆలోచిస్తున్నట్టున్నారు."

పాలు తాగుతూ సమాధానం చెప్ప లేదు కళ్యాణ్. పాలుతాగేసి గ్లాసు భార్య చేతికి అందించాడు.

"నేనడిగిన దానికి సమాధానం చెప్పారు కాదు!". గ్లాసు పక్కనున్న టీపాయ్ మీద పెడుతూ అంది సుజాత.

"అబ్బే! మామూలుగానే ఉన్నాను" మళ్ళీ అన్నాడు కళ్యాణ్.

"అయితే రోజూలా కబుర్లు ఆఫీసు విశేషాలు చెప్పడం లేదేం ?"

"ఓ అదా, నీకు యివాళ కబుర్లు కాదు...కథ చెప్తాను వింటావా ?" పైన తిరుగుతున్న సీలింగు ఫేనువంక తదేకంగా చూస్తూ అన్నాడు కళ్యాణ్. అతడొక ప్రభుత్వ యాజమాన్య సంస్థకి మానేజింగ్ డైరెక్టరు.

"అమ్మబాబోయ్ కథే! కథలు చెప్పడం ఎప్పుడు నేర్చుకున్నారు ?" కొంచెం ఆశ్చర్య పోతూ అడిగింది సుజాత.

"కథలు చెప్పడం నేర్చుకోలేదుగానీ ఓ నిజమైన కథ...వింటావా?..."

"మీరేది చెప్పినా వింటానండీ, మీరేం చెప్పినా వినడానికి హాయిగా ఉంటుంది. చెప్పండి" అంటూ లైటు తీసేసి వచ్చి మంచం మీద భర్త పక్కనే పడుకొని,

"ఊఁ, మొదలెట్టండి" అంది సుజాత డైరక్టరు.

ఒక వూళ్ళో రఘు అనే అబ్బాయి ఉన్నాడు. చాలా మంచివాడు. యమ్మే ఫస్టు క్లాసులో పాసయ్యాడు. వాళ్ళది మధ్య తరగతి కుటుంబం. ఆ యింటికి రఘే పెద్దకొడుకు. యమ్మే పాసయి ఐ.ఏ.ఎస్. చెయ్యాలని అతని ఆశ. అలాగే ఐ. ఏ. ఎస్. రిటెన్ టెస్టులో పాసయ్యాడు. యిక యింటర్వ్యూ ఉంది. దానికోసం ఎదురు చూస్తున్నాడు. కొన్నాళ్ళు గడిచిపోయాయి. ఈమధ్యలో మరో యింటర్వ్యూకి హైదరాబాద్ వెళ్ళి ఆ తరువాత బంధువుల యిళ్ళలో ఓ పది రోజులపాటు గడిపి తిరిగి యింటికి వచ్చేసరికి ఐ.ఏ.ఎస్. ఇంటర్వ్యూకి ఢిల్లీ రమ్మనమని కాయితం వచ్చింది. అది చూసి చాలా కంగారు పడిపోయాడు రఘు. యింటర్వ్యూకి ఎక్కువ వ్యవధి లేదు. మధ్యలో మూడు రోజులే టైముంది— రఘు ఉన్న ఊరినుండి ఢిల్లీకి సరిగ్గా మూడున్నర రోజులు ప్రయాణం. ఏం చెయ్యాలో అతడికి బోధపడలేదు. ఇన్నాళ్ళ తనకన్న కలలు వ్యర్థమయిపోతాయేమోనన్న బాధ ఒకపక్క, అనవసరంగా ఊళ్ళు తిరిగి కాలయాపనచేసి వచ్చిన అవకాశాన్ని చేజేతులా నాశనం చేసుకున్నానే అన్న బాధ మరొక పక్క. యింక ఆ రాత్రికి ఆ వూరి నుండి బయటికి వెళ్ళడానికి బస్సులు లేవు. ఆ వూళ్ళో రైలు స్టేషను లేదు. తెల్లవారి ఫస్టుబస్సుకి విజయనగరం వెళ్ళి హౌరా మద్రాసు జనతాని కేచ్ చేయగలిగితే ఢిల్లీ

బ్రూక్ బాండ్ గ్రీన్ లేబిల్

3 తరాల వారికి అదే
కమ్మని రుచి



గ్రీన్ లేబిల్ : అనేక సం॥ల గా బామ్మగారు దాన్ని ఉపయోగిస్తున్న విధం




గ్రీన్ లేబిల్ : అమ్మ దాన్ని ఉపయోగిస్తున్న విధం



అదే గ్రీన్ లేబిల్ : మీరు మెచ్చుకొనే విధం మరియు మీరు ఉపయోగించే విధం

మూడు తరాల వారికి అభిమాని కావడంలో ఆశ్చర్య పడనవసరం లేదు. మరియు ఈ రోజు అందుకే అధికంగా అమ్ముడవుతుంది



ఎల్లప్పుడూ శ్రేష్ఠమైనది, స్ట్రాంగైనది

OBM.5709 A/1 TEL

యింటర్వ్యూకి రోజుకు ముందురోజు రాత్రి చేరుకోవచ్చు. అది తప్పితే మళ్ళీ అమర్నాటి రాత్రే ఢిల్లీ చేరుకోవడం.

ఆ రాత్రంతా రఘుకి ఆలోచనలతో నిద్రపట్టలేదు. తను ఢిల్లీ చేరగలడా? యింటర్వ్యూకి అందుకోగలడా? ముందు యింటర్వ్యూకి అందుకోగలిగితేగదా ఆపైన ఉద్యోగం సంగతి– అసలు యింటర్వ్యూకే వెళ్ళలేకపోతే ఉద్యోగం ఎలా వస్తుంది? అతడి మనసంతా అస్తవ్యస్తంగా ఉంది.

భగవంతుడిమీద భారంవేసి మర్నాడు పొద్దున్నే అయిదున్నర గంటలకి బస్సు స్టాండుకి వచ్చాడు రఘు. యిప్పుడు విజయనగరానికి వెళ్ళే బస్సు ప్రైవేటుది. వాటికి ఒక టైమంటూ ఉండదు. ఎక్కడ పడితే అక్కడే ఆపేస్తారు. సామాన్లు లగేజీలు ఎక్కించడం దించడంతోనే సరిపోతుంది. రఘుకి ప్రైవేటుబస్సుల ప్రయాణం బాగా అనుభవమే. అయినా ఏం చేస్తాడు. యింత కన్నా మరో గత్యంతరం లేదు. ఈ బస్సు తప్పిపోతే మరో గంటన్నర వరకూ విజయనగరానికి బస్సు లేదు. అందులో వెళ్తే రైలుకి అందుకోవడం గ్యారంటీలేదు. గంటన్నర తరువాత మరి చెప్పనక్కర్లేదు.

[illegible]లో చూస్తున్న రఘుకి దూరాన బస్సు హెడ్‌లైట్లు కనపించాయి. తాపీగా షెడ్డు

కోటిగుణితం దివిదాయెత్

లోంచి వచ్చి స్టాండులో ఆగింది బస్సు. బస్సు ఆపుతూనే కిందకి దిగి టీ కొట్టు వైపు నడిచాడు బస్సు డ్రైవరు. అప్పుడు టైము అయిదు గంటల యాభై నిముషాల యింది. మెల్లగా బస్సు డ్రైవరు దగ్గరకి వెళ్ళాడు రఘు. అప్పటికి టీకి ఆర్డరిచ్చి జేబులోంచి బీడీతీసి వెలిగించాడు డ్రైవరు.

"ఈ బస్సు డ్రైవరు మీరేనా?" తాపీగా అడిగాడు రఘు.

చిత్తరపోయాడు డ్రైవరు. తనయిరవై రెండేళ్ల సర్వీసులో ఏ పాసింజరూ యిలా అడగలేదు.

"మీ పేరు...!" అతడు ఆశ్చర్యం లోంచి తేరుకోక ముందే మళ్ళీ అడిగాడు రఘు.

ఈసారి డ్రైవరు యింకా ఆశ్చర్య పోయాడు. ఈ కుర్రాడు యిన్ని వివరాలు ఎందుకడుగుతున్నాడో అతడికి బోధపడ లేదు.

"అప్పలరాజు..., ఎందుకు ?" టేబిలు మీద టీ గ్లాసు అందుకొని కొంచెంతిక్కగా అన్నాడు.

"ఆఁ...ఏంలేదు !, నేను ఢిల్లీ వెళ్ళాలి" ...నీళ్ళు నములుతూ అన్న రఘు మాటలు పూర్తికాకముందే ఫెళ్ళుమని నవ్వాడు అప్పలరాజు. గొంతులో టీ ఉండడంవల్ల పలకమారిపోయాడు. పలకమారుతూనే,

"మా బస్సు ఢిల్లీ ఎళ్ళదు, విజయ నగరం ఎళ్తాది" అన్నాడు.

చిన్నబోయాడు రఘు. అతడి ముఖం లోని మార్పుని గమనించి కొంచెం బాధ పడ్డాడు అప్పలరాజు.

"బస్సు యిక్కడ ఎన్నిగంటలకుబయలు దేరుతుంది ?" మెల్లగా అడిగాడు రఘు.

"ఆరుకి... గానీ ఆరుంపావయిపోద్ది"

"విజయనగరం ఎన్నింటికి చేరుతుంది ?"

"మా రైట్ టయిము ఎనిమిదీనలభై. తోవలోన లగేజీల్ని బట్టి టిక్కట్లు బట్టి లేటవుద్ది."

"మద్రాసు వెళ్ళే జనతా ఎన్నింటికి వస్తుంది ?"

"ఎనిమిదింపావు."

"బండి లేటు ఉంటుందా ?"

"ఉండదు. ఎప్పుడూ మేమెళ్ళేసరికి ఎళ్ళిపోద్ది."

"అయితే మీ బస్సు ఆ బండికి అందించలేదన్నమాట" హతాశుడైపోయి తనలో తను అనుకుంటున్నట్టుగా పైకి అనేసి బెంచీమీద కూలబడి పోయాడు రఘు. కళ్ళల్లో నీరు తిరగడంలేదు గాని దాదాపు ఏడుస్తున్నట్టుగా ఉంది అతడి ముఖం.

టేబిలు మీద ఖాళీ గ్లాసుపెట్టి రఘు వైపు చూశాడు అప్పలరాజు. రఘు ముఖం చూడగానే జాలి కలిగింది. అతడు ఎందు కంతబాధ పడిపోతున్నాడో అర్థం కాలేదు అప్పలరాజుకి.

"యింతకీ ఎవ్వూ ఎల్లాలన్నావ్ ?..." సౌమ్యంగా అడిగాడు అప్పలరాజు.

"ఢిల్లీ" నీరసంగా అన్నాడు రఘు.


"మరి, ఆ జనతా మద్రాసు ఎళ్తాది గదా !"


"అవును !, మద్రాసే. వైజాగ్‌లో దానికి ఒక ఢిల్లీ భోగీ తగిలిస్తారు. దాన్ని బెజవాడలో మద్రాసు నుండి ఢిల్లీ పోయే జి. టి. ఎక్స్‌ప్రెస్‌కి తగిలిస్తారు."

"ఆఁ, అలాగా" జేబులోంచి మరో బీడీ తీసి వెలిగించాడు అప్పలరాజు.

"అంత యిదైపోతున్నావు ! ఢిల్లీలో ఏటిపని ?" మళ్ళీ అన్నాడు అప్పలరాజు.

"ఉద్యోగం కోసం"





1 అప్ యొక్క 2 బిళ్లలు
ఒక్క బిళ్ల ధరలోనే!
POWER PLUS
1up
THE CHAMPION DETERGENT CAKE
1up
లక్కీ రేపర్‌ను తెచ్చుకుని ఒక బిళ్లను తీసుకోండి ఉచితంగా
ASP/WL/1-UP/2
1 అప్ ది ఛాంపియన్ డిటర్జెంట్ కేక్!
ఈ కానుక దక్షిణ భారతదేశంలోని ఎంపబడ్డ మార్కెట్లలో ఉంది. ఇది సరుకువున్నంత వరకూ.

"ఓరి!, యిక్కడెక్కడా ఉజ్జోగందొరకి నట్టు వందలు తగలెట్టి ఢిల్లీ ఎల్తన్నావేటి ?"

"అదివాలా పెద్ద ఉద్యోగం, ఢిల్లీలో తప్ప మరెక్కడా పరీక్ష జరగదు"

"ఏటా ఉద్యోగం ?...ఏటా పరీచ్చ?"

"ఐ. ఏ. యస్"

"అంటే ఏటి ?"

"అది పాసయితే కలక్టరు ఉద్యోగం వస్తుంది"

"ఓర్నాయనో!, కలక్టరే!" గబుక్కున బెంచీ మీద నుంచి లేచి అన్నాడు అప్పలరాజు.

"యింతకీ నువ్వెవలబ్బాయివి ?"

మాది ఈ వూరు కాదు మా నాన్న గారు యిక్కడ హైస్కూల్లో హెడ్మాస్టరుగా పని చేస్తున్నారు.

"హైస్కూలు హెడ్ మేష్టరా! మంచోడు కాదట పిల్లల్ని కొడతాడట, మా వోడ్ని కూడా ఒకటి రెండు సార్లు కొట్టాడట" బస్సు వైపు అడుగులు వేస్తూ అన్నాడు అప్పలరాజు. రఘు అక్కడే ఉండిపోయాడు.

అప్పలరాజు తలుపుతీసి డ్రైవరు సీట్లో కూర్చొని బుయ్యిమని హారన్ మోగించాడు. ఉలిక్కి పడి అటు చూశాడు రఘు. రఘు వైపే చూస్తున్న అప్పలరాజు అతడిని రమ్మని చేత్తో సైగ చేశాడు. ఎందుకో అర్థం గాక డ్రైవరువు తలుపు దగ్గర నిలబడ్డాడు రఘు.

"సూస్తావేటి బండెక్కు"

"రైలుకి అందించదు గదా. ఆ రైలుకి

చెయ్యని నేరానికి

కాలం
ఇంద్రజాలం
కలిపింది
నడిపింది
గడిపింది
చెడిపింది

గానం
రగిలింది
మౌనం
మిగిలింది
'శిక్షాస్మృతి' లో
లేని శిక్ష
స్మృతి శిక్ష

— కే వి స్వీ

కోటిగుణితం దివిదాయెత్తి

అందుకోకపోతే నేను టైముకి ఢిల్లీ చేరుకోలేను" నిరాశగా అన్నాడు రఘు!

"అవును! మా టయిం పెకారం అయితే బండి అందదు. గనీ నిన్ను బండికి అందిస్తాను" ధృఢ స్వరంతో అని మరోసారి హారన్ మోగించాడు అప్పలరాజు.

నమ్మలేనట్టుగా చూశాడు రఘు. అప్పలరాజు కళ్ళల్లో పట్టుదల కొట్టొచ్చినట్టు కనిపించింది. అయినా రఘుకి నమ్మకం కలగలేదు. ప్రతీ మైలుకీ రెండు మైళ్ళకీ ఎవరో ఒకరు బస్సుని ఆపుతూనే ఉంటారు. ఎక్కుతూ దిగుతూంటారు. నాయుడుగారు వస్తున్నారు. ప్రెసిడెంగారు వస్తున్నారు. ఒక్క నిముషం నిలబెట్టండి అని అయిదేసి పదేసి నిముషాలు ఆగిన సందర్భాలెన్నో రఘుకి అనుభవం. అయినా ప్రయత్నిస్తే తప్పేముంది అనుకొని తాపీగా బస్సు ఎక్కి డ్రైవరుకి ఎడం పక్కనున్న సింగిల్ సీటు మీద కూర్చున్నాడు రఘు.

అప్పలరాజు మోగించిన హారన్‌కి పక్కనున్న కిళ్ళీకొట్టు దగ్గర బాతాఖానీ కొడుతున్న కండక్టరు, క్లీనరూ చెక్కరు వచ్చారు.

"ఏటి గురూ! అప్పుడే ఎలిపోతావేటి?" అన్నాడు క్లీనరు

"బండెక్కండి" ముభావంగా అన్నాడు అప్పలరాజు.

"టయిమెంతో సూశావా?" అడిగాడు కండక్టరు.

"టయిమూ లేదు గియిమూ లేదు. ముందు బండెక్కండి" కసురుకున్నాడు అప్పలరాజు.

"ఏటలాగ సూస్తారు! ఆరవలేదేటి?" మళ్ళీ ఖంగుమంది అప్పలరాజు కంఠం.

కండక్టరూ, క్లీనరు నోళ్ళు మూతబడ్డాయి. అంత కోపంగా అప్పలరాజుని వాళ్ళెప్పుడూ చూడలేదు.

మెల్లగా చెక్కరు ముందు కొచ్చాడు.

"ఏటి గురూ! ఈవేల యవారం కొత్తగుంది" అన్నాడు కండక్టరు.

"కొత్తేటీలేదు. టయిమయింది ఎలిపోదాం?"

"రోజూ ఈ టయింకే ఎల్తన్నామేటి?"

(36వ పేజీ చూడండి)





Add more
to your life
Nova Cola
DRINK
Nova Cola
Drink
Nova Cola*
*Artificially flavoured


వెలకు మించిన విలువ
ఫిలిప్స్
3-బ్యాండ్లు
ట్రాన్సిస్టర్లు
PHILIPS
పయొనీర్
రెండు షార్ట్‌వేవ్ బాండ్‌లపై విస్తృతమైన బ్యాండ్ స్ప్రెడ్
అనువైన సైజు మనోహరమైన మధుర ధ్వని
రూ. 305/-*
ఫిలెటా
బ్యాటరీ శక్తి తగ్గినా శక్తివంతమైన స్టేషన్లనుంచి
వచ్చే అవసరపు శబ్దాలు అతి తక్కువ
గట్టిగా, అవరోధాలేమీ లేకుండా వినిపిస్తుంది రూ 330/-*
కరెంటుకు పెట్టుకొనే సదుపాయంతో కూడా లభిస్తుంది.
రూ 376/-*
కమాండర్
అత్యంత సునిశితంగా స్టేషన్లను గ్రహించే శక్తి
ఖచ్చితమైన ఫైన్ ట్యూనింగ్ ఏర్పాటు సులభంగా
కరెంటుకు మార్చుకోవచ్చు రూ 430/-*
* చిల్లరగా అమ్మే గరిష్ట వెల, ఎక్సైజ్ డ్యూటీతో సహా.
రాష్ట్ర అమ్మకం పన్ను, ఇతర స్థానిక పన్నులు అదనం.
సర్వశ్రేష్ఠమైనదానినే మీరు పొందాలని మా వాంఛ.
ఫిలిప్స్


(గత సంచిక తరువాయి)
ధర్మరాజా! ధృతరాష్ట్ర మహారాజు మిమ్మును ధర్మార్థవిదుండైన విదురుని తలపని రోజు లేదు... మీ అనుమతితో విదురుని తోడ్కొని రమ్మని నన్నంపిరి.......
సం... రాష్ట్ర మహారాజుల మాట ...ల్లరకూ శిరోధార్యము. విదుర మహాశయులు మీతో తప్పక రాగలరు...తోడ్కొని వెళ్ళండి.
పాండవుల వీడ్కొని విదురుడు సంజయుడు రథారూఢులై హస్తినాపురమునకు ప్రయాణము సాగించిరి.
సోదరా! విదురా! వచ్చినావా! బుద్ధిహీనుడనై ప్రవర్తించితిని. నన్ను క్షమింపుము. ఎన్నడు నన్ను వీడి వెళ్ళకుము
విదురుడు ధృతరాష్ట్ర మహారాజునకు ఎప్పటియట్లు అన్ని విషయములలో సహకరించుచుండెను........
శకునిమామా! పాండవపక్షపాతి విదురుడు వెళ్ళినట్టే వెళ్ళి మరల వచ్చినాడు. వచ్చినది మొదలు మహారాజుతో మంతనాలు సాగుచున్నవి. వీరు ఆ పాండవులంటే భయపడిపోవుచున్నారు వారిని తెచ్చి పట్టం గట్టగలరు.
దుర్యోధనా! ఎంత వెర్రివాడవోయి ఈ మతిలేనివారు రమ్మంటే మాత్రము నిత్య సత్యవ్రతులైన పాండవులు నియమం తప్పి రావద్దూ
ఇన్నెందుకు దుర్యోధన మహారాజా! ఈ క్షణంలో మన సకల సైన్యములతో వెళ్ళి పాండవులను జంపి శత్రుశేషం లేకుండా చేసికొనుట ఎంతయినా మంచిది.
సెబాస్ కర్ణా!
దుర్యోధన మహారాజా! సకల సైన్యములు సమాయత్తమైనవి.
దుర్యోధనాదులు తలపెట్టిన దుష్కృత్యమును దివ్యదృష్టితో వ్యాసమహర్షి తెలిసికొని వెంటనే వారియొద్దకు వచ్చెను.....

[ఇంకా వుంది]

జీవిత  మాధుర్యం

సీరియల్

యర్రగుంట్ల వరలక్ష్మీదేవి

(గత సంచిక తరువాయి)

అరుణ కళ్ళు మెల్లగా ఎర్రనైనాయి. లేచి కూర్చుంది. కోపావేశంలో శరీరం కాస్త వణకనారంభించింది.

"నేను నమ్మను. ఇదంతా వట్టి అబద్ధం. నువ్వు నీ స్వార్థానికి వినోద్‌ని వాడుకుందామను కుంటున్నావు. నువ్వు విలన్‌లా ప్రవర్తించకు."

"నన్ను నమ్ము అరుణా—నేను నీకు అబద్ధాలు చెప్పి బావుకునేది ఏమీలేదుగా. పైగా నువ్వు తరువాత వినోద్‌తో మాట్లాడి నేను నిజమే చెప్పానో లేక అబద్ధాలుచెప్పి నిన్ను మోసంచేసేనో ఇట్టే తెల్సుకోవచ్చుగా. భగవంతుడి సాక్షిగా చెప్తున్నాను. వినోద్ నాతో అన్న మాటల్నే నీకు చెప్తున్నాను. వినోద్ యిలా అనడానికి వేరే కారణముంది."

"ఏమిటది ?"

"వినోద్ వేరొకర్ని ప్రేమిస్తున్నాడు."

ఈసరికి అరుణ ఆవేశం ఆవిరై, ఘనీభవించి కన్నీరుగా మారింది. హీనస్వరంతో అడిగింది —

"ఆనందనిలయంలోని పెద్దమ్మాయి లావణ్యనా ?"

"అవును – లావణ్యను మనసారా ప్రేమిస్తున్నాడట. అతడు కోరుకున్న స్త్రీ ఆమేనట. ఆమెనే పెండ్లాడుతాననుకుంటున్నాడు. నీకు, మామయ్యకు, తన తల్లికి ఏవిధంగా చెప్పాలో తోచక జంకుతున్నాడు. త్వరలోనే మీ అందరికీ ఈ విషయాన్ని తెలియజేస్తానన్నాడు — ఇదీ కథ. నువ్వింకా సందేహిస్తే వినోద్‌నే సరాసరి అడిగి తెల్సుకో. నిన్ను ప్రేమించని వినోద్‌ని నువ్వు ప్రేమించి ప్రయోజనంలేదు. ఇక నీ ఇష్టం. నీ మనస్సును నేనేమైనా గాయపరుస్తే నన్ను క్షమించు"

ఆసరికి అరుణ దుఃఖం అధిగమించింది. మంచంమీద వాలిపోయి వెక్కివెక్కి ఏడవడం మొదలెట్టింది. అశోక్ చాలా బాధపడిపోయేడు. అరుణ దగ్గరకు వెళ్ళి ఓదార్చబోయేడు.

"అరుణా! ఏడవకు — జీవితం మనం అనుకున్నవిధంగా నడవదు. మనం జీవితంతో రాజీపడవల్సిందే!"

"అశోక్! నువ్వు వెళ్ళిపో—నన్నొ నా బాధల్ని వదలి వెళ్ళిపో. ఎవరూ నన్ను ఓదార్చి ప్రయోజనం లేదు — ప్లీజ్ గో!"

అశోక్ చేసేదేమీలేక తల వంచుకుని గది బయటకు వచ్చి మెల్లగా తలుపున్ని చేరవేసి మెట్లు దిగి వెళ్ళిపోయేడు కృంగిన హృదయంతో.

* * *

హాలులో కమలాదేవి, వినోదమూర్తి, వాసంతి కూర్చునివున్నారు. కమలాదేవికి కొడుకుమీద కోపం ఇంకా తగ్గలేదు. వినోద్ చెప్పే మాటలకు ఏవో జవాబులు పొడిగా చెప్పడం తప్ప, తనకు తానుగా ఏమీ ప్రస్తావనకు తేవడంలేదు. వాసంతి ఏవో తన స్కూలు సంగతులు చెప్తుంటే తల్లి, అన్న వింటున్నారు. ఆనాడు ఆదివారం. అందుకే వాసంతి, వినోద్ కూడా ఇంట్లోనే వున్నారు. పొద్దున్న పదిగంటలు దాటింది. పనివారంతా ఎవరి పనుల్లో వాళ్ళున్నారు.

నందనరావు చాలాకాలంనుండి తన కూతురు అరుణ పెండ్లి విషయం తేల్చుకుందామను కుంటున్నాడు. వినోద్ హైదరాబాదు తిరిగి వచ్చి అప్పుడే రెండునెలలు గడిచింది. అమ్మాయికి వయస్సు వచ్చింది. నందనరావు వయస్సు, శరీరం సడలుతూంది. త్వరగా ఒక్కగానొక్క కూతురు వివాహం అయిపోతే నిశ్చింతగా వుండొచ్చునని అతని ఆశ. రెండు సంవత్సరాలుగా ఒత్తిడిచేస్తున్నా మేనల్లుడు వినోద్ ఏమీ సరైన జవాబు చెప్పలేదు— 'తొందరేమిటి మామయ్యా — చూద్దాంలే' అనేసి తప్పుకుంటున్నాడు.

ఈమధ్యన తన చెల్లెలు కమలాదేవి తీవ్రమైన జ్వరంపడ్డప్పుడు నందనరావు చాలా ఆందోళన చెందేడు, ఏమైపోతుందోనని. ఆవిడ వున్నప్పుడే వినోద్ పెండ్లి సంగతి తేలకపోతే మేనల్లుడు తనకు అల్లుడు కాకుండాపోతాడేమోనన్న భయం నందనరావుకు లేకపోలేదు.

వినోద్ సుమారు అరవైలక్షల రూపాయల ఆస్తిపరుడు. చాలా చక్కనివాడు, యువకుడు. అతడ్ని అల్లుడుగా చేసుకునేందుకు చాలామంది కోటీశ్వరులు వలలు వేస్తున్నారు. క్లబ్బులో కూడా ఎంతోమంది అందమైన భామలు వినోద్‌ని వలచి అతడిచేత వలపించుకుని అతడ్ని భర్తగా పొందాలనే కాంక్షతో వినోద్‌కి చేరువగా వస్తున్నారు. ఈ సంగతి నందనరావుకు తెల్సు, కూతురు అరుణకు తెల్సు. అందుకే కూతురు అరుణ పైకి బావతో ఆ ఇతర యువతుల గురించి పరిహాసంగా, సరసంగా మాట్లాడినా వినోద్ మీద, ఆ సీతాకోకచిలుకల మీద ఒక కన్ను యెప్పుడూ వేసేవుంచింది.

ఈ మధ్యన వినోద్ ఆ పై ఊరులోని ఆనందనిలయంలో ఆర్నెల్లు ఉండిపోవడం, ఏతావాతా తెల్సిన విషయాల్నిబట్టి అక్కడొక చక్కని అమ్మాయి ఉందని, ఆమెతో వినోద్ చనువుగా ఉండేవాడని తెల్సిందగ్గర్నుంచి, నందనరావు ఆందోళన మరీ ఎక్కువైంది. ఇక ఉపేక్షిస్తే మోసం జరిగిపోవచ్చు. యువకుడైన మేనల్లుడు ఏ సమయంలో ఏ ప్రలోభానికి లోనైపోతాడోనన్న భయంతో ఎలాగైనా వీలైనంత త్వరగా ఈ విషయాన్ని తేల్చుకుని, వినోద్‌కి తన కూతుర్నిచ్చి వివాహం చేయాలన్న నిర్ణయానికి వచ్చేడు.

ఆనాడు ఆదివారం శలవుదినం కావడంవల్ల,

జరిగిన కథ - 13 : బ్రతికిచెడ్డ భూషణం కుటుంబం చేసుకోబోయిన ఆత్మహత్యా ప్రయత్నం వినోదమూర్తి రాకవల్ల విఫలమవుతుంది. వాళ్లను ఆదుకొనటానికి తోటను కౌలుకు తీసుకొని కొన్నాళ్లు అక్కడే వుండాలనుకుంటాడు వినోదమూర్తి. లోగడ ఆస్తిలో తన వాటా తీసుకొని దుర్వ్యసనాలకు లోనై, సినీతార తిలోత్తమ వ్యామోహంలో పడతాడు భూషణం తమ్ముడు చక్రవర్తి. ఆస్తి అంతా హరించగా భార్య నిరాదరణతో కృశించి మరణిస్తాడు. వ్యాపారంలో కలిసిరాక భూషణం అప్పులపాలవుతాడు. కౌలుకి తీసుకున్న స్థలంలో కొంతమేర కూరగాయలకు కేటాయించి, మిగిలిన స్థలంలో ఫౌండ్రీ పెట్టడానికి ప్రయత్నాలు చేస్తూంటాడు వినోదమూర్తి. 'విశాలా వెజిటబుల్ ఫారం', 'సుకుమార్ ఇండస్ట్రీస్'ల ప్రారంభోత్సవ సన్నాహాలతోపాటు; వినోదమూర్తి, లావణ్యల మధ్య ప్రేమ వికసిస్తూంటుంది. వారి ప్రేమ ఏ విధంగా పరిణమిస్తుందోనని భూషణం దంపతులు ఆందోళన చెందుతారు. ఇరువురి కుటుంబ విషయాలూ పరస్పరం తెలుసుకున్న అనంతరం వినోద్ లావణ్యను పెండ్లి చేసుకుంటానని మాట యిస్తాడు. ఈలోగా ఇంటినుండి వచ్చిన ఉత్తరాలను అందుకుంటాడు. లోగడ ఇచ్చిన అప్పును తనద్వారా వసూలుచేయ ప్రయత్నించిన మదన్‌లాల్‌ను అతను మందలిస్తాడు. అప్పు తీర్చి తనఖా దస్తావేజులు తీసుకొని, మేనమామ కూతురు అరుణ వ్రాసిన ఉత్తరం చూచిన లావణ్య తనని నిందించగా వినోద్ తన యింటికి వెళ్ళిపోతాడు. తమ్ముడు అశోక్‌పట్ల అరుణ విముఖముగా ఉన్నదని తెలుసుకొని, పాత స్నేహితులను కలవటానికి క్లబ్బుకు వెళ్తాడు వినోద్. భూషణం మనస్సులో వినోద్‌పై రామలింగం నాటిన విషబీజాన్ని విశాల, సుకుమార్‌లు తృంచేస్తారు. లావణ్యపై గల ప్రేమ కారణంగా అరుణను వివాహమాడలేనని తల్లి కమలాదేవికి, అశోక్‌కి వినోద్ ఖండితంగా చెప్పిన విషయాన్నే అరుణకు చెప్తూ తానామెను ప్రేమిస్తున్నానని తెలియజేస్తాడు అశోక్.

ఇంట్లోనే వినోద్ ఉంటాడు గనుక తన చెల్లెలు గారిను, తన మేనల్లుడితోను ఒక్కసారి సంప్రదించి దగ్గరలోనే ముహూర్తం పెట్టుకుందామన్న ఉద్దేశంతో నందనరావు వచ్చేడు.

''అన్నయ్యా! రా ఇలా వచ్చి కూర్చో. చాలా రోజులైంది ఈ వైపుకే రాలేదు నువ్వు.''

''ఏం వచ్చేదమ్మా — ఆఫీసు పని ఎక్కువగా ఉంది. ఈ మధ్యన కర్మాగారంలో ఫౌండ్రీలో మెషిన్లు ఏవో పాడైతే వినోద్ వెళ్ళేడుకదా — నేనే మళ్ళీ ఆఫీసు వ్యవహారమంతా చూసుకోవాల్సివచ్చింది.''

వినోద్ అటుగా వచ్చిన పోలయ్యను పిలచి కాఫీ తీసుకుని రమ్మన్నాడు.

''ఎందుకు వినోద్ మళ్ళీ కాఫీ — ఇందాకే ఇంటివద్ద కాఫీ తీసుకుని ఇలా వచ్చా.''

''ఫరవాలేదు మామయ్యా — కాఫీయేకదా, ఏమీ భారమైపోదు.''

కమలాదేవి మనస్సులో చిన్న భయం ఉద్భవిస్తోంది. ఆమెకు కొడుకు ఉద్దేశం తెల్సిపోయింది. కొంపదీసి తన అన్న అరుణ పెండ్లి విషయం యెత్తితే ఏం జవాబు చెప్పాలో తెలియక తికమకపడుతోంది. వినోద్ మనస్సులోనూ చిన్న అలజడి మొదలైంది. ఆరేళ్ళ క్రితం వినోద్ తండ్రి చనిపోయిననాటినుండి ఆ కుటుంబ వ్యవహారాలన్నిటిని చూసి, మనస్సుతో, మాటలతో, చేష్టలతో ఆ కుటుంబాన్ని ఆదుకుని తండ్రిలేని లోటును తీర్చేడు నందనరావు. అందుకే మేనమామంటే వినోద్‌కి ఎంతో గౌరవం. నందనరావు నిస్వార్థి. అతడూ లక్షాధికారే.

నందనరావు తల్లిదండ్రులకు నందనరావు, కమలాదేవి మాత్రమే సంతానం. చాలా సంపన్నమైన కుటుంబంనుండి వచ్చిన నందనరావు కమలాదేవి చాలా ఉన్నతంగా, అన్యోన్యంగా పెరిగేరు. నందనరావుకి చెల్లెలు కమలాదేవంటే ప్రాణంతో సమానం. మేనల్లుడు వినోద్ అన్నా చాలా అనురాగం. నందనరావు ప్రతిశ్రమించడంవల్లే వినోద్ ఇండస్ట్రీస్ ఇప్పుడున్న ఉచ్ఛదశకు చేరుకొంది.

నందనరావుకు కోపం మాత్రం కాస్త ఎక్కువే. తన మాటకు ఎవరైనా ఎదురుచెప్తే అప్పుడప్పుడు ఉధృతమైన కోపం తెచ్చుకోవడం అతడికి పరిపాటి. అతని కోపానికి దడవనివాళ్ళు బంధువర్గంలోగాని ఆఫీసు పనివారిలోగాని లేరు. అందుకే వినోద్‌కి మేనమామంటే జంకు లేకపోలేదు.

పోలయ్య తెచ్చిన కాఫీ త్రాగేసి, కప్పుని టేబిలుమీద పెట్టేసి —

''చెల్లీ! నీతో ఒక ముఖ్యమైన విషయం మాట్లాడుదామని వచ్చేను,'' అని నందనరావు సంభాషణకు ఉపక్రమించేడు.

కమలాదేవి కాస్త గ్రహించినా ఏమీ తెలియనట్లు మామూలుగా —

''ఏమిటది అన్నయ్యా?'' అని అడిగింది.

''అదే మన అరుణ వివాహం గురించి.''

''అలాగా,'' అని ఊరుకుంది.

''చూడమ్మా — అమ్మాయికి ఇరవైనాలుగు సంవత్సరాల వయస్సు వచ్చింది. వినోద్‌కి ఇరవైయెనిమిది వచ్చిందికదా ఇద్దరూ పెండ్లికి వయస్సు వచ్చినవాళ్ళే ఇంకా ఉపేక్షించడం దేనికి? గత రెండేండ్లుగా నేను అడుగుతున్నా తొందరేమిటనే అంటున్నావు. నా ఉద్దేశంలో ఏ వయస్సుకు ఆ ముచ్చట వుండాలి. ఈ వయస్సులో వాళ్ళకు వివాహం చెయ్యకపోతే మరెప్పుడు చేస్తాం చెప్పు. ఇంతకీ వాళ్ళేమి చిన్నపిల్లలుకారుగా! నాకా మునుపున్న శరీరధారుఢ్యం యిప్పుడు లేదు. ఈ ఒక్కగానొక్క కూతురుకు పెండ్లి చేసేస్తే నేను నిశ్చింతగా వుండొచ్చు. నామాట కాదనకు — మరి కాలయాపన చెయ్యకు. మనం అనుకున్న సంబంధం గనుక ఇందులో ఆలోచించడానికే ముంటుంది — చెల్లీ! చెప్పు. ముహూర్తం పెట్టించమన్నావా?''

కమలాదేవి మాట్లాడలేదు. తల వంచుకుని మౌనంగా ఊరుకుంది. వినోద్ దిక్కులు చూస్తున్నాడు. ఇద్దర్నీ వస్తున్న తుఫాను సూచనల్ని పసిగట్టేరు. నందనరావు చెల్లెలు మౌనాన్ని గమనించి ఆశ్చర్యపోయేడు.

''అదేమిటి చెల్లీ! మాట్లాడవేమి — నేనేమైనా తప్పు మాట్లాడేనా? నువ్వూ నేనూ ఎన్నిసార్లు ఈ పెండ్లి గురించి అనుకోలేదు చెప్పు. బావగారు కూడా ఈ పెండ్లి జరగాలని కాంక్షించేవారుకదా. మరి నువ్వీనాడు మౌనంగా వుండిపోవడానికి కారణమేమిటి చెప్పు?''



కమలాదేవి తలెత్తి అన్న ముఖంలోకి చూసింది. ఆమె కళ్ళలో చిన్న నీటిపొర కమ్మింది. కోపంతో అంది —

"నన్నేమి అడుగుతావన్నయ్యా — నీ మేనల్లుణ్ణే అడుగు. వాడికీ పెండ్లి ఇష్టమైతే రేపే ముహూర్తం పెట్టు, నేను కాదనను నాకు నువ్వు, అరుణ కాకపోతే ఈ ప్రపంచంలో కావల్సిన ఆత్మీయులెవరున్నారు? నా మనస్సు నీకు తెలియందికాదు. నీ మేనల్లుణ్ణే అడుగు."

నందనరావు వింతగా చెల్లెలువైపు చూచేడు. తన చెల్లెలు ఎప్పుడూ ఈవిధంగా కోపం ప్రదర్శించలేదు — ఈవిధంగా మాట్లాడనూలేదు. తన చెల్లెలుకి తనంటే ఎంతో అనురాగం. ఆమె అలా అనడానికి కారణం బహుశా తల్లికి, కొడుక్కి మధ్య ఏదో ఘర్షణ జరిగివుండాలి. అయితే వ్యవహారం ఘర్షణవరకు వచ్చిందన్నమాట ఈ ఊహ నందనరావు మనస్సుకు తాకగానే, అతడి హృదయం కాస్త మంటకు గురైంది. ఏదే ఇంతవరకు వచ్చినప్పుడు, వినోద్ నోటివెంటే ఆ విషయమేదో తెల్సుకోవడం మంచిదన్న నిర్ణయానికి వచ్చేడు.

"అబ్బాయి వినోద్! నా మాట, అమ్మ మాట విన్నావుగా. నీ ఉద్దేశమేమిటో దాచకుండా చెప్పు. ఇది చాలా ముఖ్యమైన సంగతి. బాగా ఆలోచించుకుని మరీ జవాబివ్వు. ఏదో క్షణికమైన ఆవేశాలకు లోనై అనాలోచితంగా ఏదో జవాబివ్వకు. అన్నివిషయాలనూ అన్ని కోణాలలోనించి బాగా పరిశీలించినపిమ్మట జవాబియ్యి.

మరో సంగతి నీకు తెల్సిందే నేను మళ్ళీ చెప్తున్నాను. నువ్వు అరుణను చిన్నప్పటినుండి యెరుగుదువు. అమ్మాయి బి. ఏ. పాసయింది. చాలా పరిజ్ఞానం కల మనిషి. అరుణ ప్రవర్తన, గుణం నాకన్నా నీకే బాగా తెలుసు. అరుణకు నీవంటే ఎంతో ప్రేమ. చిన్నప్పటినుండి మీ నాన్న నేను వియ్యమందడానికి నిశ్చయించుకున్నాం. మాతోబాటు మన బంధువర్గమంతా మీరిద్దరూ భార్యాభర్తలవుతారని ఏనాటినుండో అనుకుంటు న్నారు. మీరిరువురి అన్యోన్యత చూసి మీకు ఈ వివాహం సమ్మతమేనని మేము అనుకుంటు న్నాము. అరుణ అభీష్టం నాకు తెల్సు. నీ సమ్మతిని నేను తెల్సుకుంటే ముహూర్తం పెట్టిస్తాను. ఈ వివాహంవల్ల మన రక్తసంబంధం మరింత పటిష్టమౌతుంది ఇంతవరకు రెండుగానున్న మన కుటుంబాలు, ఈ పెండ్లితో ఒకే కుటుంబ మౌతుంది. నేను మీ కుటుంబ క్షేమానికి పడిన శ్రమకు తగిన ప్రతిఫలం ముట్టిందనుకుని నా శేషజీవితాన్ని ఏ చింతాలేకుండా ఆనందంగా గడిపేయగలను.

'వినోద్! ఇప్పుడు చెప్పు ఈ వివాహం నీకిష్టమేనా?"

వినోద్ చాలా ఆందోళనచెందేడు. తన జవాబువల్ల ఎట్లాంటి పెనుతుఫాను విరుచుకు పడుతుందోనని భయపడ్డాడు. కాని అట్లాంటి భయంవల్ల తనకు ఇష్టంలేని పెండ్లి చేసుకుని తనేం సుఖపడగలడు. లావణ్యను తనెన్నటికీ మోసంచెయ్యలేడు. తనిచ్చిన మాటను బూటకం చెయ్యలేడు. వాగ్దానాన్ని నెరవేర్చకపోవడం తన ప్రవృత్తికే విరుద్ధం. ధైర్యంగా పరిస్థితిని ఎదుర్కోడమొక్కటే తగిన మార్గం — ఇలా తలపోసి వినోద్ ధైర్యాన్ని పుంజుకుని మెల్లగా చెప్పేడు.

"మామయ్యా — నన్ను క్షమించు. నాకీ వివాహం ఇష్టంలేదు"

ఈ జవాబు విని నందనరావు నిశ్చేష్టుడయేడు. ఒక నిముషంపాటు అతడి నోటివెంట మాట రాలేదు. అతడి శరీరంలో ఎవరో పిచికారితో వేడిగాలిని నింపినట్లయింది.

"ఏమన్నావు వినోద్ — అరుణతో పెండ్లి నీకిష్టంలేదు — అంతేనా?"

"అవును మామయ్యా."

వస్తున్న కోపాన్ని, ఆవేదనను అణచుకుని నందనరావు ప్రశ్నించేడు.

"ఎందుకని?"

"నేను అరుణను ప్రేమించడంలేదు."

నందనరావు ఆశ్చర్యానికి అంతులేదు.

"ఏమిటీ నువ్వు అరుణను ప్రేమించడం లేదూ! మరి ఇన్ని సంవత్సరాలు అరుణతో కలసి ఆడిపాడేవే — దేనికని?"

"నా ఉద్దేశం అదికాదు. అరుణ నాకు మరదలు, నా బంధువు, నా ఆత్మీయురాలు. చిన్నప్పటినుండి నేనెరుగున్న అమ్మాయి అరుణంటే నాకెంతో అనురాగం. నా చెల్లెలు వాసంతి అన్నా అంతే. కాని నేను అరుణను నాకు కాబోయే భార్యగా ప్రేమించలేదు ఆవిధంగా నేను ప్రవర్తించనూలేదు."

"అరుణకు ఏమి లోటని నీ మనస్సులో ఆ ఉద్దేశం కలుగలేదు."

"అరుణకు ఏమీ లోటులేదు. ఆ వెల్తి అంతా నాలోనే వుంది. ఎందుకో ఆమెను భార్యగా స్వీకరించే భావనే కలుగలేదు."

"చూడు వినోద్ — నీ మాటలకు కోపగించు కోవాలో, జాలిపడాలో నాకు తెలీడంలేదు. నువ్వు నిజంగా చిన్నపిల్లాడిలా మాట్లాడుతున్నావు. నాకు నా చెల్లెలు నీకు తల్లియైన ఈ కమలాదేవి అంటే ప్రాణంతో సమానం. ఆమె నేను ఇన్నాళ్ళ జీవితంలో పొరబాటునకూడ ఒక్కనాడైనా దెబ్బలాడుకోలేదు సరికదా పరుషంగా ఒక్క మాట కూడ అనుకోలేదు. అరుణను ఎంత ప్రేమగా చూసుకుంటున్నానో, నిన్ను వాసంతిని కూడ అలాగే చూసుకుంటూవచ్చేను

నా భార్య, నేను, మీనాన్న, మీఅమ్మ ఏనాడో నిర్ణయించుకున్నాం అరుణ, నువ్వూ భార్యాభర్త లవాలని — మన రెండు కుటుంబాల మధ్య వున్న

ఈ అన్యోన్యత, అనురాగం ఈ వివాహంవల్ల మరింత దృఢపడి అవిచ్ఛిన్నంగా సాగిపోవాలని. నా భార్య పోయినా, మీ నాన్నగారు పోయినా మా ఉద్దేశం ఏమీ మారలేదు. అరుణ తన తల్లి పోయిననాటి నుండి మీ అమ్మలోనే తన తల్లిని చూసుకుంటూ ఆదరణ పొందుతూంది. అరుణ నిన్ను ఎంతగానో ప్రేమిస్తూంది

ఇన్ని ఆశలు పెట్టుకున్నాం గనుకే నువ్వు అరుణ స్వేచ్ఛగా తిరగడానికి మేమేమీ అభ్యంతరం చెప్పలేదు. మన బంధు, మిత్ర, పరివారంలో అందరికీ తెల్సు నువ్వింకా ఆమె మెడలో మూడుముళ్ళు వెయ్యకపోయినా మీ రిద్దరూ భార్యాభర్తలని. ఇప్పుడు నువ్వు అరుణను ప్రేమించడంలేదని, ఆమెను వివాహం చేసుకుందుకి ఇష్టపడడంలేదని అరుణకు ఏమాత్రం తెల్సినా గుండె పగిలి చచ్చిపోతుంది. ఆ సంగతి ఆలోచించుకో. నా మనస్సులో ఎంత ఆవేదన కల్గుతుందో ఊహించుకో!

బాబూ వినోద్ – ఇట్లాంటి పరిస్థితిలో మా కలలన్నీ కల్లలు చేయకు, మా కోరికలకు సమాధి కట్టకు. అరుణను పెండ్లి చేసుకో – మా అందరి మనస్సులకు ఆనందం కల్గించు. ఏమంటావు? స్త్రీ పురుషులు భార్యాభర్తలయేక ప్రేమ దానిమట్టుక అదే జనిస్తుంది. పెరిగి వర్ధిల్లుతుంది ఎందరెందరో దంపతులను మనం జీవితంలో చూస్తున్నాం. వాళ్ళందరు ముందు ప్రేమించుకుని వివాహం చేసుకున్నారా? ఏ ప్రేమ లేకుండా ఇన్ని సంవత్సరాలు కలసి కాపురం చెయ్యగల్గుతున్నారనుకుంటున్నావా? అట్లాంటి భ్రమ పెట్టుకోకుండా చక్కగా అరుణను పెండ్లి చేసుకో. చిన్నవాడివైనా నిన్ను ప్రార్థిస్తున్నాను – నామాట కాదనకు,'' అని ఎంతో దీనంగా మేనల్లుడు వినోద్‌ని పెద్దపులి లాంటి నందనరావు వేడుకున్నాడు.

''నాయనా వినోద్! మామయ్య మాట కాదనకు. ఈ పెండ్లికి ఒప్పుకో, లేకుంటే మేమంతా చాలా దుఃఖితులమవుతాం. ఇన్నాళ్ళు మౌనంగా వూరుకుని మా ఆశలకి నీరుపోసి పెంచి, ఇప్పుడు హఠాత్తుగా అరుణను పెండ్లి చేసుకోనంటే ఏమైనా న్యాయంగా వుందా చెప్పు. నాయనా! నామాట విను,'' అని కమలాదేవి కొడుకుని బ్రతిమాలింది

వినోద్‌కి మతి పోయినట్లయింది. తనేం చెయ్యాలి? ఇవతల ఇంతమంది బ్రతిమ్లాలుతున్నారు. అవతల – లావణ్య తనను బలంగా లాగుతుంది. ఇంతకీ తన మనస్సు లావణ్యను భార్యగా స్వీకరించగల్గుతుందిగాని, అరుణను ఆ స్థానంలో వుంచడానికి అంగీకరించడంలేదు. ఎందుకో ఆ భావనే తనకు వికృతంగా, అసహజంగా తోస్తూంది.

వినోద్ సోఫానుండి లేచి తల్లిని మేనమామను ఓ క్షణం చూచి దృఢమైన చిత్తంతో చెప్పేసేడు.

''మామయ్యా నన్ను క్షమించు. నేను అరుణను పెండ్లి చేసుకోలేను. ఆ తలంపే నాకు రావడంలేదు.''

నందనరావుకి చాలా కోపం వచ్చింది ఈ జవాబువల్ల. టుక్కున నిల్చుని వినోద్‌వైపు ఒక అడుగు వేసేడు. ఆ కోపంలో వినోద్ చెంపమీదకొట్టి ఉండునేమోగాని టుక్కున ఓ ఆలోచనకల్గి ఆగిపోయేడు.

''ఇంతకీ నువ్వు మరెవ్వరినైనా ప్రేమించేవా?''

''అవును.''

''ఎవర్ని?''

''ఆనందనిలయంలోని రాజభూషణంగారి కుమార్తె లావణ్యను.''

''నువ్వా ఊరులో పౌండ్రీని అందుకు నెలకొల్పేవన్నమాట. ఆ నెపంతో ఆ ఆరు నెలలు ఆమెతో ప్రేమ విహారాలు చేసి ఈ నిర్ణయానికి వచ్చేవన్నమాట. అయితే ఆ లావణ్యను పెండ్లి చేసుకుంటావా?''

''అవును ఆ లావణ్యను తప్ప మరెవ్వరిని పెండ్లి చేసుకోలేను.''

''లావణ్య అరుణకన్నా అందమైనదా? అరుణకన్నా విద్యాధికురాలా ? అరుణకన్నా ఐశ్వర్య వంతురాలా ? ఎందులో అరుణకన్నా అధికురాలు?''

''ఆమె మీరు చెప్పిన విశేషణాలన్నిటిలోనూ అధికురాలు కాదు. ఆమె చాలా బీదదికూడా. ఇంటర్‌వరకే చదువుకుంది. ఛాయలోగాని, అందంలోగాని అరుణకు సాటికాదు. కాని నేనామెను ప్రేమించేను. నేను కోరిన స్త్రీ ఆమే. లావణ్యానే నేను వివాహమాడడానికి నిశ్చయించేను.''

నందనరావు కోపాన్ని మరి పట్టలేకపోయేడు.

''కృతఘ్నుడా! ఇంతకు తెగించేవన్నమాట. ఇన్ని సంవత్సరాలు నన్ను, నీ తల్లిని ఆఖరికి అరుణను కూడా మోసం చేసేవన్నమాట. నేను నీకు, నీ తల్లికి చేసిన ఉపకారాన్ని, చూపిన అనురాగాన్ని అంతా మరిచేవన్నమాట. నువ్వు స్కౌండ్రల్‌వి! ఇన్నాళ్ళు నా ప్రేమనే చవిచూసేవు. ఇకముందు నా శత్రుత్వాన్ని రుచిచూడగలవు. ఈ కంపెనీనుండి నేను, కేశవరావు విడిపోవడమేగాక కర్నూలులోని గోపీనాథశర్మని, విజయవాడలోని నారాయణరెడ్డిని విడదీసి నాలుగు ఫౌండ్రీలలో రెండింటిని మేము తీసుకుని వేరే కంపెనీ స్థాపిస్తాము త్వరలోనే నీకు తెల్సివస్తుంది నా శక్తిసామర్ధ్యాలు. మా కంపెనీని నీదానికి పోటీగా నిలబెట్టి నిన్ను నీ కంపెనీని అన్నివిధాలా యెదుర్కొని నీ పతనాన్ని చూడకపోతే నా పేరు నందనరావు కాదు -- జాగ్రత్త!''

ఓ ప్రక్క విషాద ఉద్వేగంవల్ల కన్గిన కన్నీరును తుడుచుకుంటూనే విపరీతమైన కోపంతో శపథంచేసి ఆ ఇంటినుండి వెళ్ళేలు కమలాదేవివైపు చూడకుండానే గబగబా నడుచు కుంటూ వెళ్ళిపోయేడు.

వాసంతి, కమలాదేవి యేడుస్తుంటే వినోద్ నిట్టూర్చి మెల్లగా మేడమీదకు తన గదికి పోయేడు.

18

అరుంధతికి ముప్పై సంవత్సరాల వయస్సు గాని చూడడానికి పాతిక సంవత్సరాల యువతిలా ఉంటుంది. పచ్చని ఛాయతో, సమమైన ఎత్తులో చాలా పొంకంగా, అందంగా ఉంటుంది. చాలా ఫాషనబుల్‌గా తయారవుతుంది. అందరికిమల్లే జడవేసుకోదు. బాబ్‌డ్ హెయిర్, స్లీవ్‌లెస్ బ్లౌజ్‌తో చాలా ఆకర్షణీయంగా ఉంటుంది. ఆమె భర్త లోకనాథం ఓ పెద్ద విదేశీ కంపెనీలో మేనేజరుగా పనిచేస్తున్నాడు. నెలకు నాలుగు వేలు జీతం. అతడు నల్లగా పొట్టిగా, దుబ్బుగా ఉంటాడు. వాళ్ళిద్దర్నీ కలిపి చూసినప్పుడు ఆ జోడీ కాస్త ఎబ్బెట్టుగా కనిపిస్తుంది. ఇంకో ఊహ ఏం కలుగుతుందంటే ఆవిడే సంపన్నమైన కుటుంబంలోనుంచి వచ్చి ఉంటుందని, అతడే నిరుకుటుంబంనుంచి వచ్చేడని.

నిజానికి లోకనాథమే పెద్దింటివాడు, ఘనసంపన్నుడు. అతడు ఉస్మానియా యూనివర్సిటీలో బి. ఏ. ఎకానమిక్సుతో ఫస్టుక్లాసులో పాసయి, తరువాత ఇంగ్లాండు వెళ్ళి లండన్ యూనివర్సిటీలో చదివి ఎమ్. ఏ. బిజినెస్

జీవిత మాధుర్యం

ఎడ్మినిస్ట్రేషన్‌లో డిస్టింక్షనుతో పాసయి వచ్చేడు. తరువాత ఒక అమెరికన్ కంపెనీలో ఉద్యోగాన్ని సంపాదించేడు.

అరుంధతి సామాన్యమైన కుటుంబంలోంచి వచ్చింది. బి. ఏ. పాసయింది. నాగరికుడైన భర్త సహచర్యంలో ఫాషన్ నేర్చుకుంది. ఆవిడ అందాన్ని చూసి ముగ్ధుడై లోకనాథం తన ఆస్తిని, తన హోదాను ఎరగా చూపి వివాహం చేసుకున్నాడు. అరుంధతిని క్లబ్బులకు తిప్పేడు, హైసొసయిటీలో మెసలేటట్లు చేసేడు. దాని ఫలితంగా ఆవిడ నవీన యువతిగా తయారైంది కొందరు గిట్టనివాళ్ళేమంటారంటే రంభలాంటి భార్యను అండగా ఉంచుకునే లోకనాథం చిన్న ఆఫీసరు పదవినుండి అలా అలా ఎగబ్రాకి ఆఖరికి ఆ పెద్ద కంపెనీకి హైదరాబాదు విభాగంకు మేనేజరు అయిపోయేడని. నిజం ఆ భార్యాభర్తలకే తెలియాలి. నిజం అది కాకపోనూపోవచ్చు. ఎందుకంటే లోకనాథం విద్యావంతుడు, యోగ్యుడు, చాలా తెలివైనవాడు. ఉద్యోగ నిర్వహణలో ఏ లోపాల్నీ రానివ్వడు, పైగా ఆ కంపెనీ డైరెక్టర్ల మన్ననలను పొందినవాడు.

లోకనాథంకు చాలా చక్కని భవనం, చుట్టూ అందమైన తోట, పెద్ద ఫారెన్ కారు ఉన్నాయి. అరుంధతికి పూర్తి స్వేచ్ఛనిచ్చేడు. లోకనాథంకు అరుంధతి అంటే అపరిమితమైన అనురాగం. అందుకే ఆమెను ఏ విషయంలోను తప్పుపట్టలేడు, ఏమీ అనలేడు. అరుంధతియందు అతనికెంతో నమ్మకం. ఆమె ఎవరితోనైనా చనువుగా కలసి మెలసి తిరుగుతే తప్పుపట్టడు. అతడి విషయంలోను అరుంధతి అంతే. అలాగని తెల్సి, తెల్సి అతడి భార్య ఇతరులతో కలసి చెడిపోవడం ప్రోత్సహిస్తాడు, సహిస్తాడు అని అనుకునేందుకు ఆస్కారం యెక్కడా దొరకదు.

వాళ్ళు మెసలే ఆ హైసొసయిటీలో, ఆ క్లబ్బుల్లో ఒకరి భార్యను మరొకరు తమ బాహువుల్లోకి తీసుకుని డ్యాన్సు చేయడం చాలా సహజం. ఒకరి స్త్రీతో మరొకడు పరిహాస మాడడం, ఒక్కొక్కప్పుడు చేతితో చెంపను తాకి చిన్న సరసమాడడం తప్పుకాదు. అట్లాంటి వాతావరణంలో ఎదిగిన అందమైన స్త్రీ అరుంధతి. గుండె ధైర్యం, దురుసుతనం, మాటకారితనం, బిగువైన అవయవసంపద కల్గిన అందమైన స్త్రీ అరుంధతీదేవి.

అరుంధతి ఆ గోల్డెన్ హార్స్ క్లబ్బులో రెండు సంవత్సరాల క్రితం భర్తతోబాటు మెంబరైన నాటినుండి వినోద్‌మీద ఆమె కన్ను పడింది. వినోదమూర్తి దంతంతో చేసిన రాజ బొమ్మలాగుంటాడు. మంచి ఒడ్డు, పొడవు గల యువకుడు. వయస్సు మించి ఉన్న గంభీరత, ముఖ్యంగా స్త్రీలను సమ్మోహితులనుచేసే ఆ చిరునవ్వు అరుంధతిని మైమరపింపజేసింది. వినోద్‌ని రహస్యంగా తనవాణ్ణి చేసుకోవాలని ఆశపడింది కొన్ని వలలు విసిరింది – గాని వినోద్ ఆ చిరునవ్వుతోనే, ఆమె ఆత్మగౌరవానికి ఎట్లాంటి భంగం కలుగకుండా తప్పించుకున్నాడు కాని పట్టువిడువని విక్రమార్కుడికిమల్లే తన యత్నాలను విరమించుకోలేదు. పైగా ఆమె కోరిక బలపడజొచ్చింది.

వినోద్ తన మేనమామ నందనరావుతో ఘర్షణ పడిననాటి సాయంత్రం క్లబ్బుకు వచ్చేడు. ఆనాటికి అరుణగాని, అశోక్‌గాని క్లబ్బుకింకా రాలేదు. వినోద్ పెండ్లి విషయంలో తన ఉద్దేశాన్ని తల్లికి, మేనమామకు, అశోక్‌కి చెప్పేసిన తరువాత అతడు మామూలుగా అరుణకు ఫోనుచేసి క్లబ్బుకి తీసుకునిరావడానికి సాహసించలేకపోయేడు. అతడు ఆ హక్కును కోల్పోయేడు. హఠాత్తుగా వినోద్‌కి ఆ అంశం తెల్సివచ్చింది. ఆశ్చర్యపోయేడు. తరువాత కొంత మనోవేదన కల్గింది

తనకి తన తల్లికి వారం రోజుల క్రితం జరిగిన ఘర్షణ తరువాత తన తల్లి తన చెల్లెలు వాసంతి కూడా తనతో సరిగా మాట్లాడంలేదు. తనింట్లో తనే పరాయివాడుగా భావించ బడ్తున్నాడు. ఆఖరికి ఇంట్లో పనివాళ్ళకు కూడా ఆ శత్రుత్వం గాలి సోకినట్లుంది. ఎందుకంటే వాళ్ళందరికీ అరుణంటే ఎంతో అభిమానం, గౌరవం. అట్లాంటి అరుణను తను వివాహం చేసుకోవడంలేదని మెల్లమెల్లగా వాళ్ళందరికి తెలిసి వాళ్ళ శరీరాలతోబాటు, వాళ్ళ మనస్సులు తనంటే బిగుసుకుపోతున్నాయి. వాళ్ళకి తనకి మధ్యన ఏర్పడిన ఈ దూరాన్ని వాళ్ళ చేష్టలలోను, వాళ్ళ చూపులలోను వినోద్ పసిగట్టేడు. అదంతా తన దురదృష్టమనుకుని నిట్టూర్చి ఊరుకున్నాడు. తరువాత ఈనాడు మేనమామతో ఈ సంఘర్షణ. దానితో వినోద్ మనస్సు చాలా కలవరపడింది.

ఆనాటి సాయంకాలం క్లబ్బుకు వచ్చిన వినోద్ మనస్సు ఈ పరిణామాలన్నిటివల్ల చాలా అస్తవ్యస్తంగా ఉంది. అందులో మరొక వింత ఏమిటంటే వినోద్ ఎవరిగురించి అందరితో శత్రుత్వం తెచ్చుకుని తన ఆప్తులకు, తన పరివార మందరికి బాధను కల్గించేడో ఆ వ్యక్తి తనని దూషించి తనకు దూరంగా ఉండి తనను ద్వేషిస్తుంది. ఏ విధంగా చూసినా అతని మనస్సుకు సాంత్వనకల్గే మార్గం గోచరించలేదు. అట్లాంటి పరిస్థితుల్లో ఎవరితోను డ్యాన్సు చేయడానికి మనస్కరించక దూరంగా కూర్చున్నాడు. అందర్నీ చూస్తూ ఏదో వెల్తిగా ఫీలవుతున్నాడు. అటుగా వచ్చిన సుధాకర్ వినోద్‌ని చూసి.

''హల్లో వినోద్ — అరుణ రాలేదా? ఫీలింగులోన్లీ?'' అని పరిహాసమాడి సోఫాలో వినోద్ ప్రక్కన కూర్చున్నాడు. అటుగా వచ్చిన

జయ జనత కి జయ దారి

దూరదర్శన్ కెమెరాలు, వ్యాపార ఛాయా చిత్రకారులు, పనిపాటలేని వచ్చిపోయే ప్రజలు 'జన్‌లోక్' పరిసరాలలో గుంపులు గుంపులుగా వచ్చుచుండిరి.

లోకనాయక జయప్రకాశ్ నారాయణ్ జన్‌లోక్ ఆస్పత్రిలో 21 వ అంతస్తులో మరణంతో పోరాటం జరుపుతుండెను.



నటుడు ప్రేమనాథ్ అతని కుమారుడు ప్రేమ్‌క్రిష్ణ శ్రీ జె.పి.ని చూడవెళ్తున్నారు.

నేతలు — నాయకులు వచ్చారనగానే దూరదర్శన్, ఫిలిం డివిజన్, వ్యాపార ఛాయా చిత్రకారుల కెమెరాలు ప్రారంభం. మన ఫోటోలు రావలయునని నేతల నాయకుల వెంబడి ప్రజలు గుంపులుగా తిరుగుచుండిరి.

కొంతమంది వ్యాపార ఛాయాచిత్రకారులను తన చేతులో వుంచుకుని చంద్రశేఖర్, మోహన్ ధారియా, ఎసేవ్, మృణాల్‌గోరే, శరద్‌పవర్‌తో నిలుచుండి ఫోటోలు తీసుకును చుండిరి. రక్షణ మంత్రి జగజీవన్‌రావ్ 'జన్‌లోక్' ఆస్పత్రికి వచ్చారు. ఆయనతో సేవాదల్ ఛాయా చిత్రకారుడు వచ్చాడు.

ఇద్దరు — నలుగురు కార్యకర్తలు నాయకుల మంత్రులతో వచ్చుచుండిరి. మరికొంతమంది 'సకుటుంబ సహపరివారము'తో వచ్చుచుండేవారు.

లోకనాయక్ జయ్‌ప్రకాశ్‌నారాయణ్ పరిస్థితి ఎలా వుందని తెలుసుకోటానికి 'జన్‌లోక్' ఆస్పత్రికి వచ్చేవారికి 'విజిటర్స్ — బుక్' వుంచారు. అందులో హిందీ, మరాఠీ, గుజరాతీ, కానడీ, ఉర్దు, ఆంగ్లం అనేక భాషలలో 'సందేశ్' వ్రాసినారు. కొందరు 'సందేశ్' వ్రాయక 'జన్‌లోక్' ఆస్పత్రికి వచ్చిపోయినట్లు సంతకాలు చేసినారు. అందులో సర్వశ్రీ మోహన్‌ధారియా, సమరేంద్రపాటిల్, నరేంద్రతిడకే, శ్రీమతి ఆభామైత్రీ సంతకాల సంఖ్యలో వున్నారు. అందులో కొందరు కవిత్వాలు వ్రాసినారు.

'జైన్‌ప్రకాశ్‌పీ' పేరు గల ఒక గృహస్థుడు ఒక ఖండకావ్యము వ్రాసినారు.

గగనమే రవీ, థల్ పర్ తాజ్
హిందుస్తానకే సితారే శ్రీ జయ్‌ప్రకాశ్
పర్ భారతీయకే థిల్ మే యహ్ ఆశ
కీ 'జన్‌లోక్' మే హో జల్ది స్వస్థలాభ్

జయ్‌ప్రకాశ్ ప్రకృతి ఆరోగ్యము గురించి పరమేశ్వరుని కోపతాపాలతో వేడుకున్నట్లు 'తారాచంద్ పన్‌పలియా' పేరు గల గృహస్థుడు వ్రాసిన కవిత్వము.



జె.పి. ఆరోగ్యంకోసం జన్లోక్ ఆసుపత్రి ఆవరణలో ప్రార్థనలు : శ్రీ మోహన్ ధారియా పాల్గొంటున్న దృశ్యం.

క్యా ప్రభూ !
ఆప్‌కే దర్బారమేభీ
ఇమర్జన్సీ ఆగయా హై ?
యా ఆప్కే యహా
అంధేరా భాగయా హై ?

అనేకమంది పరమేశ్వర కృపతో ఆయన తొందరలో 'సుధారణ' కావలయునని ఆశని వ్యక్తపర్చినారు. మరికొందరు 'నా దేవుడు నిన్ను రక్షణచేయును' అని విశ్వాసం వ్యక్తపర్చారు.

విజిటర్స్ — బుక్‌లో కమ్మలు తీయుచుండగా సందేశాలు, కవిత్వాలు బయటపడినవి. ఇప్పుడు ఆ పుస్తకం మూసివేసినారు. 'జన్‌లోక్' ఆస్పత్రిలో భజన ప్రార్థనలు జరుగుచుండెను. సినీ నటుడు ప్రేమ్‌నాథ్ కూడ వచ్చారు.

శ్రీ జయ్‌ప్రకాశ్‌నారాయణ్ కోసం 'ఆగష్టు క్రాంతి మైదాన్'లో హిందూ, ముస్లిమ్, క్రిశ్చన్, బోహరీ, పారశీ, బౌద్ధ ఇత్యాది ధర్మగురు ప్రార్థన చేశారు తర్వాత కళ్యాణజీ ఆనందజీ పూజ్య మహాత్మాగాంధీ ప్రియమైన భజన 'వైష్ణవజనతో' పాడినారు. అంతకుముందు రేడియో స్టార్ వసంత్ ఉపాధ్యాయ్ సరస్వతీ భజన పాడినారు.

— మాస్టర్ రిచ్చభూమేశ్వర్

క్లబ్బుబాయ్‌ని పిలిచి — "టూ పెగ్స్ స్కాచ్ విస్కీ — టు గ్లాసెస్" ఆర్డరిచ్చేడు.

సాధారణంగా వినోద్ — "సారీ సుధాకర్ ఇప్పుడొద్దు". అనేవాడే — గాని అనాడు అతడి మనస్సులో ఏవో అలలున్నాయి. వాటిని తట్టుకోవటానికి స్కాచ్ సహాయం అవుసరమైంది. వినోద్ ఏమీ అభ్యంతరం చెప్పలేదు.

విస్కీ వచ్చింది — ఛీర్స్ చెప్పుకుని తాపీగా పుచ్చుకోడం మొదలెట్టేరు ఏవో కబుర్లు చెప్పుకుంటూ. క్లబ్బుబాయ్ సోఫాముందు చిన్న టేబిలు పెట్టి దానిపైన ఒక ప్లేటు జీడిపప్పు, ఒక ప్లేటు పొటాటో చిప్స్ పెట్టేడు. కాస్సేపట్లో మరో స్నేహితుడు రాఘవన్ కూడా వచ్చిచేరేడు. ఏవో వార్తల గురించి మాట్లాడుకోడం మొదలెట్టేరు.


వీరిలా మాట్లాడుకుంటుంటే అరుణ, అశోక్ వచ్చేరు. అశోక్ వినోద్‌ని చూసి చిరునవ్వుతో పలకరించేడు. అరుణ చూసి, చూడనట్లుగా ముందుకు సాగిపోయింది, మరో గదిలోనున్న కౌన్సెలిని కలవడానికి. అశోక్ ఆమెను అనుసరించేడు నీడలా. వినోద్ మనస్సులో చిన్న ముల్లు గుచ్చుకున్నట్లయింది. 'అయితే అరుణకు నేను చెప్పే అవుసరంలేకుండా తెల్సిపోయిందన్నమాట. ఇదీ ఒకందుకు మంచికే,' అని మనస్సును సమాధానపర్చుకోబోయేడు వినోద్.

ఇలా మాటలు సాగుతుంటే రాఘవన్ మరో రౌండు డ్రింక్సు తెప్పించేడు. తరువాత తన వంతు రాగానే వినోద్ మరో రౌండు విస్కీ తెప్పించేడు. వినోద్ సాధారణంగా క్లబ్బులోగాని, బయటగాని, ఇంట్లోగాని రిక్కర్సు తీసుకోడు. ఏమైనా ముఖ్యమైన పార్టీలు జరిగినప్పుడు కంపెనీకోసం ఒక్క పెగ్గు పుచ్చుకుంటాడు. అట్లాంటిది ఈనాడు మనస్సులోని అలజడిని అణచివేయడానికి మూడు గ్లాసుల విస్కీ పుచ్చుకోగానే అతడి మెదడు బాగా దిమ్మెక్కిపోయింది. చూపు కాస్త చెదరడం మొదలెట్టింది.

ఈలోగా బ్యాండు వచ్చింది. వాయిద్యాలు మొదలయ్యేయి. డ్యాన్సు మొదలెడుతున్నారు. కొంతసేపటినుండి అరుంధతి దూరాన్నుంచి వినోద్‌ని గమనిస్తూనేవుంది. ఆ ఉదయమే ఆమె భర్త లోకనాథం ఆఫీసు పనిమీద కారు తీసుకుని విజయవాడ, అక్కడనుండి నెల్లూరు, తెనాలి తమ బ్రాంచి ఆఫీసులను తనిఖీ చేయడానికని బయలుదేరివెళ్ళేడు. మరి నాల్గురోజులకుగాని రాడు. అరుంధతి ఈ అవకాశాన్ని సరిగా వినియోగపర్చదల్చింది. వినోద్ దరిదాపుల్లోకి

[34వ పేజీ చూడండి]

అద్వితీయ




తెలుపు.ఎన్నటికీ
తరగని తెల్లని తెలుపు.
తరగని తెల్లని తెలుపు
యొక్క రహస్యాన్ని
ఆకళించుకుంది
విమల్ సూటింగ్.
అందువల్లే విమల్
వైట్ సూటింగ్
తెలుపు తరగని తెలుపు;
అద్వితీయమైన
తెలుపు.

VIMAL®
A RELIANCE PRODUCT

సూటింగ్స్

భారత దేశంలోని అత్యంత ఆధునికమైన
టెక్స్‌టైల్ మిల్లు వారి ఉత్పాదన


విమల్



'గంధర్వ కన్య'లో జయమాలిని

వాతావరణం బాగుపడేవరకు పెద్దచిత్రాలు తీయను

అన్నారు లయన్ విశ్వేశ్వరరావుగారు ''వాతావరణం ఏం బాగులేదు బాబా ఎన్నిరోజుల్లో, ఎంతతొందరగా సినిమాలు తీసేస్తాము అనే ధోరణే ఎక్కువగా కన్పిస్తోందిపుడు పర్‌ఫెక్షన్ పోయింది పొల్యూషన్ ఎక్కువైంది ఇచ్చే డబ్బులు ఇస్తూనే, ఆర్టిస్టులకు సలాములుచేసి పనులు చేయించుకోవల్సిన గడ్డురోజులొచ్చాయి ఏదిబట్టినా టెన్షన్ పోయే సినిమాలు తీస్తున్నా, వచ్చే సినిమాలు వస్తూనేవున్నాయి ఇలాంటి వాతావరణంలో పెద్దచిత్రాలు తీయడం నాకిష్టంలేదు ఈ స్పీడు తగ్గాలి ఆ డామినేషన్ పోవాలి ఈ రెండూ జరిగిననాడు పెద్ద చిత్రం గూర్చి ఆలోచిస్తాను'' అన్నారు దర్శక, కథకుడు శ్రీ విశ్వేశ్వరరావు

విప్లవాత్మకమైన సినిమాలనే మీరు తీయడానికి కారణం చెప్పగలరా అనడిగినందుకు విశ్వేశ్వరరావుగారు ఇలా చెప్పారు ''నేను పెద్దచిత్రాలు తీసినా, వాటిల్లో కూడా విప్లవభావాన్ని ప్రవేశపెట్టాను వాస్తవానికి ఈ ప్రపంచాన్ని బాగుపరచగలిగిన వ్యక్తులు ఇద్దరే ఒకరు నిర్మాత, మరొకరు దర్శకుడు సమాజంలో జరుగుతున్న నగ్నసత్యాలను తెరమీద చూపించి, ప్రజల్లో చైతన్యాన్ని తీసుకురాగలిగిన నేర్పు, ఓర్పు ఆ ఇద్దరికే వుంది కానీ నేడు ఎంతమంది చేస్తున్నారా పని? నేను చేసే పని చాలామందికి నచ్చకపోవచ్చు దాన్ని గురించి నాకవసరం నా అంతరాత్మకు మంచిదని తోచిన పని చేస్తున్నాను అదే నాకు తృప్తి నేననుకున్న నిజాలను వెండితెరమీద చూపిస్తున్నాను అది ఏ కొంతమందికి మాత్రమే నచ్చుతుందని నాకు తెలుసు ఆ కొంతమంది ఇచ్చే డబ్బులతోనేగా మళ్ళీ నేను చిత్రం తియ్యాలి అలా తియ్యాలి అంటే సందేశాత్మక చిత్రాలనే తియ్యగలముకానీ భారీ చిత్రాలు తియ్యలేముగా అసలు అలాంటి భారీ చిత్రాలు తియ్యాలనే ఆశ లేనప్పుడు, ఎందుకోసం హైరానాపడాలి? నా చిత్రం ద్వారా కొంత సమాచారాన్ని సమాజానికి అందించాననే ఆత్మతృప్తి నాకు మిగిలితేచాలు అదే నా పెట్టుబడి అదే నా ప్రాఫిటు'' అన్నారు నిర్మాత విశ్వేశ్వరరావుగారు

''నగ్నసత్యం మార్చిలో సెన్సారయింది ఏప్రిల్ మాసంలో విడుదలచేద్దాం అనుకుంటున్నాను'' అన్నారు విశ్వేశ్వరరావు పట్టభద్రులు నటించిన ఈ ''నగ్నసత్యం'' చిత్రం నవచైతన్యానికి మరో మార్గదర్శి అవుతుందని నా నమ్మకం


షిప్ డైనింగ్ హాల్లో జ్యోతిలక్ష్మి డాన్స్

అది షిప్‌లో డైనింగ్ హాల్ ''కెప్టెన్ కృష్ణ'', గురూజీ, రామదాసు రావూజీ ప్రభృతులు కొలువుతీరివున్నారక్కడ ఇంతలో జ్యోతిలక్ష్మి వచ్చిందక్కడికి ఓరకంటితో అందర్నీ చూసింది ''లంగరేస్తే నిలిచింది ఓడ, నా రంగు చూడరా వన్నెకాడ, మందేస్తే ఎక్కింది మత్తూ, నే చిందేస్తే కిక్కంతా చిత్తూ'' అంటూ మత్తుగా, గమ్మత్తుగా ఆడుతూ, పాడుతూ, వేడి, వేడి వాతావరణాన్ని సృష్టించింది జ్యోతిలక్ష్మి హొయలు, వగలు చూసి, ''కెప్టెన్‌కృష్ణ'', ఆమెతో చేతులు కలిపి, జోరుగా, హుషారుగా నాట్యంచేయడం మొదలెట్టాడు ''ఈ ఆట, పాట వెనుక బోలెడంత సమాచారం వుంది ఆ సమాచారాన్ని ఇప్పుడే చెప్పేస్తే థ్రిల్ పోతుంది కనుక ''కెప్టెన్ కృష్ణ'' చిత్రం విడుదలయ్యే వరకు ఓపికపట్టండి'' అన్నారు దర్శకుడు శ్రీ కె యస్ ఆర్ దాస్

శక్తి సినీ ఎంటర్‌ప్రైజెస్ బ్యానరుపై శ్రీ డి రాజశేఖరరెడ్డి నిర్మిస్తున్న సెంటిమెంటల్ సస్పెన్స్ చిత్రం ''కెప్టెన్ కృష్ణ'' మార్చి ఆఖరి వారంలో జరిగిన నాల్గు రోజుల వర్క్‌తో పూర్తయింది ఏప్రిల్లో డబ్బింగ్, రీ-రికార్డింగ్ జరుగుతుంది మేలో విడుదలౌతుంది

హీరో కృష్ణ వెరైటీ పాత్ర పోషిస్తున్న ఈ వర్ణ చిత్రంలో శ్రీప్రియ, మోహన్‌బాబు, నాగభూషణం, ప్రభాకరరెడ్డి, ప్రసాద్‌బాబు, ఆనందమోహన్, సిహెచ్ కృష్ణమూర్తి, సురేష్, రాజేశ్వరి, జ్యోతిలక్ష్మి ముఖ్య తారాగణం

శ్రీ అలపాటి రాధాకృష్ణారావు నిర్వహణలో తయారయ్యే ఈ చిత్రానికి శ్రీ మళ్ళపూడి (కథ, మాటలు), శ్రీ బాలసుబ్రమణ్యం (సంగీతం),


NEW!
NON-SOGGY BLUE DETERGENT CAKE
AVIX
WASHES DIRT OUT. PUTS WHITENESS IN
కొత్తది!
గోద్రెజ్ సమర్పణ
ఎవిక్స్
నీలిరంగు డిటర్జెంట్ కేక్
మురికిని లాగి పారేస్తుంది.
అదనంగా తెల్లదనాన్ని అందిస్తుంది
ఎవిక్స్ బట్టలకు తెల్లదనాన్ని, తళతళను కలిగించేందుకు సరికొత్త మార్గం. ఎవిక్స్‌తో మురికి వదిలి పోతుంది. ఎవిక్స్ లో తెల్లదనాన్ని అందజేసే శక్తివంతమైన పదార్థం ఉంది. అది మీ బట్టలకు ఇంతకు ముందెన్నడూ లేనంత తెల్లదనాన్ని, తళతళను సమకూరుస్తుంది. ఎవిక్స్ ప్రత్యేకంగా సూత్రీకరింపబడింది. ఇది ముద్దగా కాదు, గరుకుగా అయిపోదు. ఎవిక్స్ ఒకే ముక్కలా పడుంటుంది గనక పూరిగా అరిగిపోయేదాకా వాడేవీలు. ఎవిక్స్‌తో మీరు ఎక్కువ బట్టలను ఉతికే సదుపాయం. పొదుపుచేసే అనువు. నిజానికి డిటర్జెంట్ సబ్బు బిళ్ళలు అలా ఉండాలనేగా మీరు కోరుకునేది—అందుకే నేడే కొనండి.
ముద్దగా అయిపోని
ఎవిక్స్
నీలిరంగు డిటర్జెంట్ కేక్
చాలాకాలం ఆటివచ్చేది

శ్రీ దేవరాజ్ (కెమెరా), శ్రీ చలం (కళ), శ్రీ వెంకటేశ్వరరావు (కూర్పు), శ్రీ బం(డ్రెడ్డి నరసింహారావు (సహకార దర్శకత్వం), శ్రీ వెంకన్నబాబు (ప్రొడక్షన్) సాంకేతిక సారధ్యం వహిస్తున్నారు ఊటీలో తీసిన కృష్ణ, శ్రీప్రియల సాంగ్, షిప్‌లో తీసిన జ్యోతిలక్ష్మి సాంగ్ ఈ చిత్రంలో హైలెట్స్‌గా వున్నాయి ఫయిట్స్ కంపోజింగ్ కొత్త పంథాలో నడిపింది చిత్రంలో

ప్రముఖ దర్శకులతో మోహన్‌బాబు

నేడు సినీ తారాపథంలో వుజ్వలంగా ప్రకాశిస్తున్న తారల్లో మోహన్‌బాబు కూడా ఒకరు అంటే ఎవరికీ అభ్యంతరం వుండదనుకుంటా దాదాపు ప్రముఖ దర్శకులందరితో పనిచేశారు మోహన్‌బాబు ప్రముఖ సంస్థల చిత్రాలన్నింటిలోనూ వేషాలు వేశారు ఈ సంవత్సరం ఎంతమంది ప్రముఖ దర్శకుల, సంస్థల చిత్రాల్లో నటిస్తున్నారో పరికిస్తే ఈ క్రింది లిస్టు సమాధానం చెబుతుంది

శ్రీ దాసరి నారాయణరావు దర్శకత్వంలో "పెద్దిళ్లు చిన్నిళ్లు", "రంగూన్ రౌడీ" (విజయమాధవి పిక్చర్స్), శ్రీ లలితా మూవీస్ చిత్రాల్లో నటిస్తున్నారు

శ్రీ కె యస్ ఆర్ దాస్ దర్శకత్వంలో "మొనగాడొచ్చాడు" (త్రిమూర్తి కంబైన్స్), "కెప్టెన్ కృష్ణ" (శక్తి సినీ ఎంటర్‌ప్రైజెస్) చిత్రాల్లో నటిస్తున్నారు

శ్రీ ఎ మధుసూదనరావు దర్శకత్వంలో భువనేశ్వరీ పిక్చర్స్ ప్రొడక్షన్ నెం 1, శ్రీ యస్ డి లాల్ దర్శకత్వంలో "అందడు - ఆగడు" (శ్రీకాంత్ పిక్చర్స్), శ్రీ రాజాచంద్ర దర్శకత్వంలో కుమారస్వామి ఫిలింస్ ప్రొడక్షన్ నెం 1, శ్రీ దుర్గా నాగేశ్వరరావు దర్శకత్వంలో "విజయ" (మాగంటి రవీంద్రనాథ్ చౌదరి, విజయబాపినీడుగార్ల చిత్రం) చిత్రాల్లో ప్రముఖ



'ఎర్ర గులాబీలు'లో శ్రీదేవి

సినిమా

పాత్రలను పోషిస్తున్నారు మోహన్‌బాబు

దేవర్ ఫిలింస్ తెలుగు, తమిళ భాషల్లో తీస్తున్న "అమ్మ ఎవరికైనా అమ్మ" చిత్రంలో, జూన్, జూలై నుంచి మళ్లీ దేవర్ ఫిలింస్ నిర్మించే రెండు కొత్త చిత్రాల్లో శ్రీ మోహన్‌బాబు ముఖ్య భూమికలను ధరిస్తున్నారు ఈ చిత్రాలకు ఒకే శ్రీ దేవర్ అల్లుడు శ్రీ ఆర్ త్యాగరాజన్ దర్శకుడు

ప్రముఖ నిర్మాత శ్రీ డి మధుసూదనరావు అన్నపూర్ణా పిక్చర్స్ బ్యానరుపై నిర్మిస్తున్న కొత్త చిత్రంలో ఒక ముఖ్య పాత్రకు తనను ఎన్నుకున్నట్టు తెలుపుతూ, శ్రీ మధుసూదనరావు చిత్రంలో తను పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్టు మోహన్‌బాబు చెప్పారు

శ్రీ యస్ డి లాల్ దర్శకత్వంలో "అమ్మాయి కావాలి" అనే చిత్రంలో తొలిసారిగా హీరోగా నటించినట్టు, తమిళంలో "యార్ విరోధి" అనే చిత్రంలో హీరో పాత్రను పోషించినట్టు మోహన్‌బాబు చెప్పారు

పై డైరీని చూస్తే, "ఎంత బిజీ మోహన్‌బాబు" అనిపిస్తుంది మనకు అతను సినిమా లోకంలో బిజీ ఆర్టిస్టు అభిమాన లోకంలో క్రేజీ ఆర్టిస్టు

"ప్రియబాంధవి" ప్రత్యేకతలు

మన శారద మహోన్నత నటనకు మరో నిదర్శనమే "ప్రియబాంధవి" చిత్రం అంటారు శ్రీపతి ఫిలింస్ అధినేత శ్రీ శ్రీపతిరావు "మనుషులు మారాలి", "శారద" చిత్రాల తర్వాత శారదగారి నటనకు పని కల్పించిన చిత్రమే "ప్రియబాంధవి" అంటారు చిత్ర దర్శకుడు శ్రీ దొరై ఇలాంటి టిపికల్ రోల్స్ చేయడంలో తనకు తనే సాటి అని నిరూపింపబడే చిత్రమే "ప్రియబాంధవి" అంటారు చిత్ర నిర్వాహకుడు శ్రీ బి వెంకటేశ్వరరావు ఆ చిత్ర కథను వింటుంటే వారన్న మాటల్లో నిజం వుందని ఈ కలానికి తోచింది

"ప్రియబాంధవి" మార్చి 19 నుంచి, ఏప్రిల్ 5 వరకు జరిగిన షూటింగ్‌తో పూర్తయింది శారద, రంగనాథ్, కాంతారావు, ధూళిపాళ, పండరీబాయి, రూప, రావికొండలరావు, విజయభాను, బేబీ తులసి, మరియు నాగేష్ ముఖ్యపాత్రలను పోషిస్తున్న ఈ చిత్రానికి ప్రముఖ ఛాయాగ్రాహకుడు శ్రీ ఇషాన్‌ఆర్యా దగ్గర పని చేసిన శ్రీ రంగా కెమెరా సారధ్యం వహించడం మరో విశేషం పెండ్యాల వరదారెడ్డి, వెంకట్రామన్, యం రామకృష్ణ తెర వెనుక సాంకేతికవర్గం

- శ్రీనివాస్ ★

